ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 10-03-2026 పేజీలు : 16

# అంతిమ యుద్ధం

## రుణమా ... శరణమా?

గడువు సమీపిస్తుండటం తో టెన్షన్ టెన్షన్
భద్రతా బలగాల మోహరింపుతో ఏం జరగబోతుంది
ఇక కర్రెగుట్టల కథ సమాప్తం కానుందా ...!
ఇంతకీ కర్రెగుటల్లో ఎంతమంది మావో లు ఉన్నారు..!
మరి కొద్ది రోజుల్లో తేర పడనున్న ఉత్కంఠత
దశాబ్దాల చరిత కలిగిన మావోయిజం అంతం కానుందా !
మొన్న తెలంగాణ సీఎం ముందు భారీ లొంగుబాటు
డెడ్ లైన్ లోపు మరిన్ని డెడ్ బాడీలా ! లొంగుబాట్లా ?



5 పేజీలో...

# క్రీడాశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష

హైదరాబాద్, మార్చి 09 (విజన్ ఆంధ్ర) : క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్షించారు. హాజరైన మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, SAT చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, SAT ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చ .ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడంతోపాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు,



శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషణ



హైదరాబాద్, మార్చి 09 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ పోలీస్ అకాడమీలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని అభినందిస్తున్నా ,మనం ఎక్కడున్నామో తెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుంది.

13 పేజీలో...

# ప్రగతి ప్రణాళికలో భాగంగా హుస్నాబాద్‌లో 5 కే రన్

7 పేజీలో...

గురుకుల హాస్టల్‌లో విద్యార్థులచే కలిసి భోజనం చేసిన మంత్రి

నిర్మాణంలో ఉన్న 250పడకల ఆసుపత్రి పరిశీలన ఏడాదిలో పూర్తి చేయాలి

బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం



# మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



12 పేజీలో...

# చదువే గొప్ప ఆయుధం

## -ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దౌల్తాబాద్, మార్చి 9(విజన్ ఆంధ్ర): దౌల్తాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర వసతిగృహంలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బక్కి వెంకటయ్య హాజరై విద్యార్థులకు మార్గదర్శక ప్రసంగం చేశారు.



16 పేజీలో...

# మహిళా శక్తికి ఘనంగా వందనం

## సూరారం జై శ్రీరామ్ నగర్‌లో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, మార్చి 9 (విజన్ ఆంధ్ర): మహిళల సాధికారత, ప్రతిభను గుర్తిస్తూ సూరారం కాలనీ జై శ్రీరామ్ నగర్‌లోని లూయిస్ బ్రేయిలి భవన్‌లో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నాయకుడు వారాల వినోద్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం డిప్యూటీ ఎంఆర్ఓ పున్నమరాజు నాగజ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు సంఘంలోని బ్రాహ్మణ మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించి చీరలను అందజేశారు. కార్యక్రమంలో మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఆటలు, వినోద కార్యక్రమాలు సందడి వాతావరణాన్ని సృష్టించాయి. మహిళలు ఆనందంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు వారాల వినోద్ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగం, సామాజిక సేవ వంటి అన్ని రంగాలలో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాజంలో మరింత గౌరవం, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక



పాత్ర పోషిస్తాయని తెలిపారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం డిప్యూటీ ఎంఆర్ఓ పున్నమరాజు నాగజ్యోతి మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి అండగా నిలబడటమే కాక సమాజంలో సానుకూల మార్పుకు దారితీసే శక్తిగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలకు విద్య, స్వావలంబన, నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని ఈ విధంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, సంఘం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాక సమాజ నిర్మాణానికి కూడా బలమైన ఆధారం అని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలను గౌరవించడం, వారికి ప్రోత్సాహం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మహిళల ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక అభివృద్ధి కోసం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం తరఫున పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సర్వేపల్లి రమేష్ కుమార్, మహిళా విభాగ ప్రతినిధులు మాలతి, రేఖాజ్యోతి, లక్ష్మి కుమారి, గీత, సాయి సుందరి, శ్రావణి, హైమ, రామసీత, సునీత, ఉమాదేవి, శ్రీధరాచార్యులు, శివభాస్కర్, జగదీశ్, హరీరాఘవేంద్ర, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, సత్యనారాయణ, కిషోర్, చంద్రశేఖర్, వేణు ముదిరాజ్, అనిల్, రామకృష్ణతో పాటు సంఘ మహిళా విభాగ సభ్యులు, ప్రతినిధులు మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వడ్డెర కులమును ఎస్టీ జాబితాలో చేర్చాలి



## ఎమ్మెల్యే విజయుడు కి వినతిపత్రం అందజేసిన జిల్లా వడ్డెర సంఘం నాయకులు

అలంపూర్ మార్చి 9 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శాసనసభ్యులు విజయుడు ని సోమవారం జిల్లాకు చెందిన వడ్డెర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అణగారిన వడ్డెర నవ్వు తెగ 47 ఏళ్ళుగా (ఎస్టీ) డిమాండ్ కోసం పోరాడుతున్నాము. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో పిలువబడి వడ్డెర్లము కష్టపడి పనిచేసే నవ్వ గిరిజనులము మా చెమట రక్తంతో భారతదేశంలో ఆధునిక కట్టడాలను నిర్మించాము. కావున ప్రభుత్వంతో మాట్లాడి మమ్ములను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే విజయుడు కి వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ లో మరిగిన నూనెతో తినుబండరాలు తయారీ

**- ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**-ఎలాంటి అనుమతులు లేకుండా తయారీ**

**-పట్టించుకోని సంబంధిత అధికారులు**

నర్సాపూర్ 9 మార్చ్ (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ పరిధిలోని ప్రధాన పట్టణమైన దౌల్తాబాద్ లో చౌక నూనెతో నిత్యం పిల్లలు తినే తినుబండరాలు తయారు చేస్తున్నారు. ఈ తినుబండరాల తయారీకి గ్రామపంచాయతీ అనుమతులు గానీ ప్రభుత్వ అనుమతులు గాని ఎలాంటి అనుమతులు లేకుండా తయారీ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా నాణ్యతలేని నూనె పిండిల తోటి చిన్నపిల్లలు తినే తినుబండరాలు తయారు చేస్తూ మండల్ లోని ఇరు గ్రామాలకు తిరుగుతూ కిరాణా షాపులలో సప్లైచేస్తూ తక్కువ ధరలకే తినుబండరాలు అమ్ముతున్నామని తప్పుడు ప్రచారాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఈ తినుబండరాలు తినడం వల్ల క్యాన్సరు, బీపీ, షుగర్, పక్షవాతం, చర్మ వ్యాధులో రోగాల బారిన పడి



ప్రజలు రోజు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ నాణ్యతలేని తినుబండరాల తయారీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వట్టెళి...

సంస్థాన్ నారాయణపురం,మార్చి 9 విజన్ ఆంధ్ర : ప్రాథమిక పాఠశాల గుజ్జలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కలెక్టర్ గా ఎర్ర పూజిత, డిఈఒగా ఎర్ర రోహిత్ కుమార్, ఎంఈఓగా బొల్లెం కార్తీక్, చైర్మన్ గా ఎర్ర శ్రేయాన్షి, ప్రధానోపాధ్యాయులు గా వస్కుల శ్యామ్ దీక్షిత్ భాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయ రాములు మాట్లాడుతూ... విద్యార్థులు అందరు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లి తండ్రులకు,సమాజానికి సేవ చేయాలని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్ర పారిజాత్ ప్రధానోపాధ్యాయులు బోయ రాములు,ఉపాధ్యాయురాలు బి.మంజుల బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఏర్పుల సావిత్రిమ్మ,ఎర్ర రమణ, విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిసి కాలనీ వాసుల కల సాకారం నూతనంగా రేషన్ షాప్ (సబ్ సెంటర్) ప్రారంభం



మల్యాల, మార్చి 09 (విజన్ ఆంధ్ర) : మల్యాల మండల కేంద్రంలోని బిసి కాలనీ నివాసితుల చిరకాల కోరిక నెరవేరింది. గత కొంతకాలంగా రేషన్ షాపు అందుబాటులో లేక 14, 15, 16 వార్డుల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, సోమవారం బిసి కాలనీలో నూతన రేషన్ షాపు (సబ్ సెంటర్)ను సర్పంచ్ బొట్ల జయప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రామానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, తహసిల్దార్ వసంత కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామ సర్పంచ్ జయప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కటకం వినయ్, ఈఓ శ్రీకాంత్, 15వ వార్డు మెంబర్ శ్రీనివాస్, 14వ వార్డు మెంబర్ మరియు గ్రామ ముఖ్య నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## - సుందరగిరిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

చిగురుమామిడి,మార్చు 08(విజన్ ఆంధ్ర):మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఆదివారం మహిళా దినోత్సవంను పురస్కరించుకొని సుందరగిరి గ్రామపంచాయతీలో సర్పంచ్ జంగా శిరీష రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు అందరితో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, సీ.ఏ లు, మహిళ సంఘ అధ్యక్ష,కార్యదర్శులను,మహిళ వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి మహిళా అని కీర్తించారు. నేటి కాలంలో మహిళలు విద్య,వైద్యం, రాజకీయాలు, క్రీడలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో అద్భుత



విజయాలు సాధిస్తున్నారు. ఒక మహిళ చదువుకున్న విద్యా వంతురాలు అయితే కుటుంబం మొత్తం కూడా ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. అందుకే మహిళలకు సమాన హక్కులు,గౌరవం, అవకా శాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సూరారం పరిధిలో మహిళ అదృశ్యం

- మెట్కన్ గూడా ఎలిగెన్స్ అపార్ట్‌మెంట్‌కు చెందిన నల్ల రాధా కోసం పోలీసులు గాలింపు
- సమాచారం తెలిసినవారు తెలియజేయాలని విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్, మార్చి 9 (విజన్ ఆంధ్ర) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళనకు గురిచేస్తోంది. మెట్కన్ గూడా ప్రాంతంలోని ఎలిగెన్స్ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న నల్ల రాధా (50) అనుమానాస్పద పరిస్థితుల్లో కనిపించకుండా పోయి నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నల్ల రాధా భర్త నల్ల వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఇటీవల ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తెలిసింది. దీంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. విషయం తెలిసిన వెంటనే సూరారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన మహిళకు సంబంధించిన ఫోటోను పోలీసులు విడుదల చేసి, ఆమెను ఎవరైనా ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే సమాచారం అందించాలని ప్రజలను కోరుతున్నారు. నల్ల రాధా గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు సూరారం పోలీస్ స్టేషన్ లేదా 8712663299 నంబర్‌కు సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. స్థానికులు కూడా మహిళ ఆచూకీ కోసం పోలీసులకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

## బైంసా నారాయణ హై స్కూల్‌లో ఎస్ ఎల్ సి

బైంసా :మార్చ్ 09:,విజన్ ఆంధ్ర. ఎస్ ఎల్ సి నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థుల సంభాషణతో పాటు ప్రజెంటేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని నారాయణ స్కూల్ ఏజీఎం ప్రసాద్ , ప్రిన్సిపాల్ ప్రభు చెప్పారు. భైంసా పట్టణంలోని నారాయణ స్కూల్ లో శనివారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ టును ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్ అండ్ డి సంగీత మేడం మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా పురోగతి, ప్రతిభలు, సాధనాలను తల్లిదండ్రులకు ఆత్మవిశ్వాసంగా ప్రదర్శించారని చెప్పారు. ఎస్ ఎస్ సి ప్రాముఖ్యత స్పష్టంగా ప్రతిబింబించిందని చెప్పారు. విద్యార్థుల్లో బాధ్యత, స్వీయ మూల్యాంకనం ప్రోత్సహిస్తుందని వివరించారు. అభ్యాస ప్రక్రియలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించేందుకు సముచిత వేదికను అందించిందని చెప్పారు. మెరుగుదలకు అవసరమైన అంశాలను గుర్తించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి ఓ వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ హరిత, ఏవో గజ్జరం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెరువు కాదు.. రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

**నెలలు గడుస్తున్న పట్టించుకోని యంత్రాంగం**

**- రోడ్డుపై జారిపడి ఎంతోమందికి గాయాలు**

**-వాహనదారుల ఇక్కట్లు తీరేది ఎప్పుడో**

పెన్ పహాడ్, మార్చి 9( విజన్ ఆంధ్ర ) : సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల పరిధిలోని అన్నారం- మిర్యాలగూడ వెళ్లే ప్రధాన రహదారిపై పొట్లపహాడ్ గ్రామ సమీపంలో కొన్ని నెలలుగా రోడ్డుపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయంగా మారింది. ఆ రోడ్డుపై నిలిచిన నీటి నుండి వాహనాలు వెళ్లాలంటేనే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు బైక్ మీద వెళ్లాలంటే ప్రాణాలను అరిచేతుల పెట్టుకొని భయపడుతూ వెళ్లాల్సిన పరిస్థితి, అదే రాత్రి సమయం అయితే వాళ్ల బాధలు వర్ణాతీతం ఆ రోడ్డుపై ప్రయాణించే వారికే ఆ నరకం అంటే ఏమిటో తెలుస్తుంది అని వాహనదారులు వాపోతున్నారు. నెలలు గడుస్తున్న అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాహనదారులు పేర్కొంటున్నారు. ఎంతోమంది వాహనదారులు ఇదే రోడ్డుపై పడి గాయాల పాలైన చూసి చూడనట్లు గా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రాకపోకలకు అంతరాయం లేకుండా వాహనదారులు సురక్షితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



మామిడి శోభన్ బాబు గౌడ్

వాహనదారుడు

మా గ్రామం నాగులపాటి అన్నారం.నేను నిత్యం జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి ఇదే రహదారిపై ప్రయాణించాల్సి ఉన్నది. పొట్లపహాడ్ గ్రామ సమీపానికి వచ్చిన తర్వాత ఈ ప్రధాన రహదారిపై కొన్ని నెలలుగా నీళ్లు నిలిచి ఉన్నందున మరీ ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణించాలంటేనే భయం భయంగా ప్రయాణిస్తున్నాను. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందిస్తారని ఆశిస్తున్నాను.

# కొంపల్లి సర్కిల్ ప్రజావాణిలో 8 వినతులు స్వీకరణ

కొంపల్లి, మార్చి 9 (విజన్ ఆంధ్ర): సిఎంసీ కొంపల్లి సర్కిల్--56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మొత్తం 8 వినతిపత్రాలు అధికారులకు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా పాండు బస్తీ ప్రాంతానికి చెందిన ప్రజలు డ్రైనేజ్ నీరు రోడ్లపైకి రావడం, బస్ సౌకర్యాల లేమి వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. అదే ప్రాంతంలో ఉన్న ఓపెన్ నాలాపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, అలాగే నాలా మరమ్మత్తులు చేయాలని కోరుతూ వినతులు సమర్పించారు. జై శ్రీరామ్ నగర్ ప్రాంతంలో మట్టి కుప్పలు, నిర్మాణ వ్యర్థాలను తొలగించాలనే అభ్యర్థనతో పాటు గవర్నమెంట్ బోర్వెల్స్‌కు పెట్టిన డమ్మీ లాక్స్ తొలగించాలని స్థానికులు కోరారు. అదేవిధంగా ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరం ఏర్పాటు చేయాలని కూడా వినతి పత్రం సమర్పించారు. దూలపల్లి ప్రాంతంలోని స్టీల్ సిటీ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లపై చర్యలు తీసుకోవాలని మరో వినతిలో కోరగా, న్యూ స్టీల్ సిటీలో ప్లాట్ నంబర్ 56, సర్వే నంబర్లు 157,




161లో జరుగుతున్న అక్రమ షెడ్ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మరో ఫిర్యాదు అందింది. ప్రజల నుండి అందిన వినతిపత్రాలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# బాల్కొండలో జబర్దస్త్ కమెడియన్స్ సందడి

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి.) మార్చ్ 9 :-నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గం కేంద్రంలోని పేరుందిన శాంభవి ఉన్నత పాఠశాల 19 వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రాత్రి జబర్దస్త్ కమెడియన్ బుల్లెట్ బాస్కర్ నౌతి నరేష్ లిఖిత అశేషా జానవాహిని ముందు సందడి చేసారు. బుల్లెట్ బాస్కర్ విద్యార్థుల్ని ఉద్దేశిస్తూ గురువుల పట్ల విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండాలని,శాంభవి పాఠశాల యాజమాన్యం ఇద్దరూ కవల పిల్లలని విద్యా పట్ల శ్రద్ధ ఇద్దరు ఎందరో విద్యార్థుల్ని తీర్చి దిద్దిన ఏకైక విద్యాసంస్థ శాంభవి ఉన్నత పాఠశాలేనని అయన అభినం దించారు. శాంభవి పాఠశాలల విద్యాసంస్థ చైర్మన్ మధుసూదన్ రాజు,ప్రిన్సిపాల్ రవీన్ ప్రసాద్, మాట్లాడుతూ 2007లో 135 పిల్లలతో ప్రారంభమైన పాఠశాల నేడు 426 విద్యార్థులతో మణిపూర్ నాగా లాండ్ టీచర్లతో విద్యాభివృద్ధికి పాటు పడుతుం దని ఇందులో చదివిన విద్యార్థు లు డాక్టర్లుగా నేవీలో పలు పదవుల్లో ఉన్నారని, ప్రస్తుతం ఒకటో తరగతి నుండి కంప్యూటర్ విద్యతో పాటు ఈ. ఈ. ఎల్.ప్రోగ్రాం కూడా ప్రవేశపెట్టామని, అలాగే "అబకాష్" తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష పైగా విద్యార్థులు పోటీల్లో ఉండగా



మా పాఠశాల కు చెందిన 35 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సంపాదించారని,మా పాఠశాల విద్యార్థులకు అనేక మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో మా విద్యార్థులు పాల్గొన్నారని, పాఠశాలలో సైనిక శిక్షణలో భాగంగా యన్. సి. సి.యూనిట్ కోసం లేఖలు వ్రాసా మని అలాగే ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థు లు నూటికి నూరు శాతం ప్రథమ శ్రేణిలో ఉ త్తీర్ణులు అవుతున్నా రని వారు వివ రించారు. పిల్లని కొడితే తప్పు కాదు, క్రమ శిక్షణలో భాగంగా ఉపాధ్యా యులు పిల్లల్ని కొడి తే నే పిల్లలు చదువుతారని స్థానిక సీనియర్ జర్నలిస్ట్ విశ్రాంత వ్యాయామ సంచాలకులు బి . ఆర్. నర్సింగ్ రావు అన్నారు. సంక్షేమ గురు కులాల్లో పని చేస్తున్న కాలంలో డ్యూటీలో ఉండగా ఆనాటి విద్యార్థుల్ని కొట్ట దం వాళ్లే చదువు మీద శ్రద్ధతో చదివిన అజ్మీర ప్రకాష్ నేడు డాక్టర్ గ మల్లారెడ్డి నారాయణ హాస్పటల్లో విధు లు నిర్వహిస్తూ 10 సంవ త్సరాల కాలంలో 12,000 మందికి గుండె ఆపరేషన్లు చేసిన "వైద్య నారాయణు డిగా " పేరు ప్రఖ్యా తలు సంపాదించారని పైగా 1984 నుండి 2015 వరకు గురుకులాల్లో చదివిన విద్యార్థు లు అందరూ పోలీస్ / ఫారెస్ట్ / ఆర్మీ / రెవిన్యూ / మొదలగు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఒకరైతే న్యూ ఢిల్లీ లోని ఆలిండియా మెడికల్ సైన్సెస్ లో డాక్టర్ గ, మరొకరు ముఖ్య మంత్రి కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్ గ ఉన్నారని నర్సింగ్ రావు వివరించా రు. అనంతరం బాల్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ విశిష్ట అతిథిగా పాల్గొని సభను ఉద్దే శిస్తూ బాల్కొండ ప్రజలు తమ ఇళ్లల్లో ఇళ్లల్లో పరిశుభ్రత ఎలా పాటిస్తారో అలాగే ఇంటి ముందు కూడా ప్లాస్టిక్ కవర్లను ఉపయో గించుకోకుండా ప్లాస్టిక్ రహిత గ్రామంగా పేరు రావాలన ప్రజా నీకానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ లోని వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిజిటల్ పే మెంట్స్ అవేర్నెస్



సారంగాపూర్, మర్చి 09 ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లోని బీరవెల్లి గ్రామం లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆదేశాల మేరకు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో బీమా పాలసీలు మరియు బ్యాంకు లోన్స్, ద్వారా కార్ల లోన్స్ గాని సేవింగ్ మరియు పొదుపు లు జమ చేసుకోవాలని అని అన్నారు. ఇతరులు ఎవరైన మీ మొబైల్ కు (ఓటీపీ ) లు గాని, సైబర్ నేరగాళ్ల కు ఏమి చెప్పవద్దు అలాగే బీమా పథకాలు జీవిత, ప్రమాద, ఆరోగ్య,ఆస్తుల, వాహనాల బీమలు చేసుకోవా లని మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా మ్యూచ్ వాల్ పండ్స్ చేసుకోవలని లిడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్ ఖాతా దారులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమం లో (ల్ డి యమ్ )లిడ్ బ్యాంకు మేనేజర్ రీజినల్ మేనేజర్ లు విలాస్, నవీన్, భాగ్య శ్రీ బీరవెల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సూర్యశేఖర్ రెడ్డి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, మాణికుమార్ బ్యాంకు సిబ్బంది అనీల్ బీరవెల్లి గ్రామ సర్పంచ్ బ్యాగారి గంగవ్వ ఎల్లన్న పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా కొంపల్లి సర్కిల్‌లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం

## ప్రభుత్వ కార్యాలయాలు, బస్తీ దవాఖానాల్లో క్లీన్లినెస్ డ్రైవ్ -- ప్రజల సహకారం అవసరమని అధికారులు పిలుపు

కొంపల్లి, మార్చి 9 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు సోమవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొంపల్లి సర్కిల్--56లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం (క్లీన్‌లినెస్ డ్రైవ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బస్తీ దవాఖానాలు, కమ్యూనిటీ హాల్స్, మున్సిపల్ కాంప్లెక్సులు , ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా శుభ్రత పనులు చేపట్టారు. కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంస్థల చుట్టూ ఉన్న ప్రాంతాల్లో మురుగు, చెత్త పేరుకుపోకుండా ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు, బస్తీలు, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి పునాదిగా నిలుస్తుందని



తెలిపారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుతూ మున్సిపాలిటీ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం

## -ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

## -ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ.

జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 9 (విజన్ ఆంధ్ర ) :ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగంగా తమపై నమోదైన కేసు విచారణ నిమిత్తం ఎమ్మార్పీఎస్ నాయకులు న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో కలిసి జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, గతంలో మల్యాల ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధనంపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్, సోమవారం కోర్టు విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ మాట్లాడుతూ, పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని నక్క సతీష్ డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి కరాటేపోటీల్లో శ్రీ వశిష్టకిడ్స్ ప్లేస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

మల్యాల, మార్చి 09 (విజన్ ఆంధ్ర) : మల్యాల మండల కేంద్రంలోని శ్రీ వశిష్ట కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు.జగిత్యాల జిల్లా ధర్మపురిలో నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కుంగ్ ఫూ ఉ కరాటే ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో స్కూల్ విద్యార్థులు తమదైన శైలిలో రాణించి మొత్తం 15 పతకాలను కైవసం చేసుకున్నారు. అందులో నలుగురు విద్యార్థులు బంగారు పతకాలు, ఐదుగురు వెండి పతకాలు, మరియు ఆరుగురు కాంస్య పతకాలను సాధించి పాఠశాలకు మరియు మండల కేంద్రానికి గర్వకారణంగా నిలిచారు.?ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మూదాం తిరుపతి మాట్లాడుతూచదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన మాస్టర్ చిరంజీవిని మరియు పతకాలు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



ఆత్మరక్షణ విద్యలైన కుంగ్ ఫూ, కరాటే వంటి క్రీడలు పిల్లల్లో క్రమశిక్షణను, ధైర్యాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ముత్యాలా అన్న - మమ్మల్ని ఆదుకోండి

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి )మార్చ్ 09:- మంచాన పడ్డం ముత్యాలా అన్న - మమ్మల్ని పేదల పెన్నిధి ముత్యాల సునీల్ ఆదుకోవాలని బాల్కొండ లో మంచాన పడ్డ రోగుల అర్థనదాలు ఇలా ఉన్నా యి.బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలోని గ్రామాల్లోని నిరుపేదల ఇళ్లల్లో శుభ మరియు అశుభ కార్యక్రమాల్లో నేనున్నాని అండగా ఉండే కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ మమ్మల్ని ముఖ్య మంత్రి సహాయ నిది మంజూరు చేయించి ఆదు కోవాలని ఇద్దరు రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇశీదుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాల్కొండ కు చెందిన అలిశెట్టి రాజారామ్ (82) బి. సి. పద్మశాలి

స్థానిక ఎన్టీఆర్ కాలనీలో నివసిస్తున్నారు, శబరిమలై లో కొలువై ఉన్న అయ్యప్ప అంటే మహా భక్తి ఈ అయ్యప్ప ఆలయానికి శబరిమలై 17 వెళ్లడం జరిగింది.ఇందులో 03 మార్లు సైకిల్ పైన 01 సారి పాదయాత్రను కామరెడ్డి నుండి శబరిమల వెళ్లడం జరిగింది ఈయనకు నడక అంటే మహా ఇష్టం సైకిల్ సవారీ అంటే నా ఇష్టం ఇందులో భాగంగా జనవరి నెలలో 41 రోజు అయ్యప్ప దీక్ష చేస్తూ ఉండగా చివరి రోజున కామరెడ్డి లో ఉన్నటువంటి అయ్యప్ప ఆల యానికి సైకిల్ పై బయలుదేరాడు ఎలాగో కామరెడ్డి చేరుకొనే సరికి సాయంత్రం 4:00 కాగా ఒక హోటల్లో టీ తాగి కామారెడ్డి అయ్యప్ప ఆలయం రోడ్డులోవెళ్తు ఉండగా సడన్ గా కళ్ళు తిరిగి పడిపోవటంతో తుంటి కాలు ఎముక విరిగి పోవడంతో అయ్యప్ప భక్తులు రాజారాం కుటుంబానికి సమాచారం ఇవ్వగ నిజామా బాద్ లోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించడంతో లక్ష రూపాయల వరకు ఖర్చు కాబడింది ప్రస్తుతము నడ వలేని స్థితిలో మంచాన పడడం వల్ల సొంత ఇంటిని కాదని ప్రస్తుతశీ హరిజన కులానికి చెందిన ఇంటి యజమాని సురేష్ ఇంట్లో రాజారాం భార్యతో కిరాయి గా ఉంటున్నారని తెలుసుకున్న బాల్కొండ సీనియర్ సిటిజన్ సీనియర్ జర్నలిస్టు మరియు నిజాంబాద్ జిల్లా మానవ హక్కుల సామాజిక సాంస్కృతిక విభా గం అధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు తో పాటు మరో దినపత్రిక స్థానిక విలేఖరి సూత్రావే సంతోష్ కుమార్ తో కలిసి శనివారం రోజున అలిశెట్టి రాజా రామ్ నివసిస్తున్న ఇంటికి వెళ్లడం జరిగింది అలిశెట్టి రాజారామ్ మంచంపై కదలలేని స్థితిలో పడి ఉండడం ఇద్దరూ అవాక్కయ్యారు ఇదీ ఇలా ఉండగా స్థానిక నెహ్రూ నగర్ కాలనీలో నివసిస్తున్న ముదిరాజ్ ముది రాజ్ కులానికి చెందిన శ్రీమతి రాజవ్వ (70) భర్త సోమాజి నడ్పున్నను చూసుకునే వారు లేక చింతించి చనిపో యారు కుమారుడు గల్ఫ్ లో ఉద్యోగం చేస్తూ ఉండగా శ్రీమతి రాజవ్వ కు ఉన్నపలంగా చేతులు కాళ్లు పడిపోవడంతో మంచాన పడి ఉన్నారు. ఇది వరకే ముఖ్యమంత్రి సహాయ నిధికి మంజూరు గురించి 2024 లో పంపించగా ఇంతవరకు మంజూరు కాలేదు దీంతో కూడా ఆమె మరి నడవలేని లేవలేని స్థితిలో మంచానికి పరిమితమై ఉంటుంది ఈమె





సునీల్ అన్నకు విజ్ఞప్తి

మీరు గత 30 సంవత్సరాలు నుండి బాల్కొండ నియోజకవర్గం లో ఆపదలో ఉన్న నిరుపేదలకు తోపాటు ఆయా కుటుంబాల్లో శు భకార్యాలకు హాజరవుతూ ప్రజల సంక్షేమం దృశ్య ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా ఆదుకోటనే ఉన్నారు పైగా 2020లో మహమ్మారి కోవిద్ రోజుల్లో కూడా జాతీయ రహదారి అయిన హైదరాబాదు నుండి కాశ్మీర్ వెల్లె జాతీయ రహదారి పై కాలినడకన వెళ్లే బాటసారిలకు మార్చ్ నుండి ఏప్రిల్ నెల వరకు ప్రతిరోజు అల్పాహారము భోజనాలు చపాతీలు బాటసారులకు ఇస్తూ సేవలు చేసుకున్నారు ఈ విషయం వివిధ పత్రికల్లో మీడియా ద్వారా సామాజిక మధ్యంలో ప్రచారం కూడా జరిగింది.అలిశెట్టి రాజారామ్ (82) మరియు శ్రీమతి రాజవ్వ (70) ఇద్దరు కూడా వైద్య ఖర్చులు కు పెట్టిన ఖర్చులు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకుని ఉన్నారు వీరిద్దరి దరఖాస్తులు ఏ దిశలో ఉన్నాయో వెంటనే మంజూరు చేయించి ఇవ్వాలని బాల్కొండ సీనియర్ సిటిజన్ సీనియర్ జర్నలిస్టు మరియు నిజాంబాద్ జిల్లా మానవ హక్కుల సామా జిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు తో పాటు మరో దినపత్రిక స్థానిక విలేఖరి సూత్రావే సంతోష్ కుమార్ ముత్యాల సునీల్ అన్నకు విజ్ఞప్తి చేస్తున్నారు.



## గ్రూప్--3 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఆడిటర్ / పే ఒ అకౌంట్స్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు

నడిగూడెం మార్చ్09 (విజన్ ఆంధ్ర) : నడిగూడెం మండలం ఎక్లాశ్‌ఖాన్‌పేట తండా గ్రామానికి చెందిన బనోతు వెంకన్న, కుమారుడు బనోతు ఉపేందర్ ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్--3 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఆడిటర్ / పే ఒ అకౌంట్స్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగ నియామకానంతరం గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ సర్పంచ్ శ్రీమతి ధరావత్ వరలక్ష్మి డా. వెంకట రమణ గారి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, సోషల్ మీడియా కన్వీనర్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి ఉన్నత స్థానాన్ని సాధించిన ఉపేందర్ గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో శ్రమిస్తే విజయాలు సాధ్యమని ఆమె తెలిపారు.

కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొని ఉపేందర్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ బచ్చలి సత్తయ్య..

కుకునూరుపల్లి, మార్చి 09,విజన్ ఆంధ్ర : ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక " రోజువారి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పనుల అమలుతీరును పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యం, సంస్థాగత నిర్వహణ, రికార్డుల నిర్వహణ, పరిపాలన సామర్థ్యం పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి , ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ,పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన సూచనలు తప్పకుండా పాటించాలని ప్రధానోపాధ్యాయులు కూరెల్లి శ్రీనివాస్ రెడ్డికి సూచించారు . ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 2026 సంబంధించిన ఫ్లెక్సీని పాఠశాలలో ఆవిష్కరించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయినీలకు, అంగన్వాడీ టీచర్, ఆయా, వంట కార్మికులు, పారిశుద్ధ్య కార్మికురాలికి ఎంఈఓ సన్మానం చేశారు. ఈ సందర్భంగా




వారు మాట్లాడుతు సమాజ నిర్మాణానికి స్ఫూర్తిదాయకమైన పాత్రను పోషిస్తున్న మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శంకరయ్య, నాగరాణి, సరిత, పుణ్యవతి అంగన్వాడి టీచర్ పరిపూర్ణ, ఆయా స్రవంతి, పాఠశాల వంట కార్మికులు హంసవ్వ , పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ మహిళ బాపు బొమ్మ అవార్డు దకించుకున్న మంగమ్మ.



నడిగూడెం మార్చ్09 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా తెలంగాణ పర్యాటక శాఖ సహకారం తో దివ్యవాణి క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో దివ్య వాణి నేతృత్వంలో ఆదివారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని దాస్ల హోటల్ ఏర్పాటు చేసిన విశ్వ మహిళ బాపు బొమ్మ 2026 పురస్కారం నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి మందుల మంగమ్మ ను వరించింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅధితిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆమె ను శాలువ, బాపు బొమ్మ మెమొంటో తో సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. పేదరికం లో పుట్టి మొక్కవోని దీక్షతో ఏక కాలంలో ఐదు ఉద్యోగాలు సాధించడం హర్షనీయం, ఎందరికో ఆదర్శం అన్నారు.అనంతరం దివ్యవాణి 5 వేల రూపాయలు కానుక అందించారు. ఈ కార్యక్రమం లో మెగాస్టార్ చెల్లలు, కృష్ణంరాజు, సతీమణి, టీవీ యాంకర్స్, ప్రముఖులు పాల్గొన్నారు.

# అంతిమ యుద్ధం-రుణమా ... శరణమా

చర్ల, మార్చి 9 (విజన్ ఆంధ్ర) : మావోయిజం ఒకప్పుడు పల్లె ప్రాంతాలలో దళారి వ్యవస్థను పెత్తందారితనాన్ని ఎదిరించి ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు అండగా ఉంటూ ఎందరో మేధావులు మావోయిజం వైపు మొగ్గుచూపి మావోయిజాన్ని ముందుకు నడిపి ప్రత్యేక పార్టీగా గుర్తింపు తెచ్చి ఏళ్ళు గడుస్తున్నా మావోయిస్టు పార్టీ ఒక ప్రత్యేకతను సంతరించుకుని అటవీ మార్గంలో జీవిస్తూ గన్నులతో పోరాటం చేసే మావోయిజం నేడు అంత్య దశకు చేరుకుందా అంటే నిజమే అని చెప్పాలి కేంద్ర హోం శాఖ మా మావోయిజా మట్టు పెట్టడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగుతుంది ఆపరేషన్ పహార్ వంటి పథకాలతో మావోయిస్టుల గుండెల్లో రైళ్లు పరిగెటిస్తుంది దిక్కుతోచని నిస్సహాయ స్థితిలో మావోయిస్టు పార్టీ కొట్టుమిట్టాడుతుంది కర్రెగుట్టలలో హిడ్మా దొరికాడంటే కగార్ ఆపరేషన్ ముగిసినట్లే ఓ మోస్తారు మావోయిజం అంతమైనట్టే అన్నట్లు అందరూ భావిస్తున్నారు అయితే మావోయిస్టు దేవ్జీ అలియాస్ తిప్పరి తిరుపతి , మల్లారెడ్డి అలియాస్ సంగ్రామ్ ల లొంగుబాటు తో 80% మావోయిస్టు పార్టీ కనుమరుగైనది , మలిదశ ఆపరేషన్ కగార్ 2 తో భారీ డ్రోన్లతో , కర్రే గుట్టలను భద్రత దళాలు భారీగా మొహరించి మిగిలినా మావోయిస్టు ల జాడ కోసం జల్లెడ పడుతున్నాయి, మార్చి 31 కి ఇంకా 22 రోజులే డెడ్ లైన్ ఉండటం తో భద్రతా బలగాలు ఆపరేషన్ ఉధృతం చేసి అంతిమ యుద్ధాన్ని నిర్వహిస్తున్నాయి.

### నాడు ఆ లేఖ తోనే కర్రెగుట్టల ప్రస్తావన మావోయిస్టుల ఉనికి ఆచూకీ

మావోయిస్టుల అచుకి కోసం అటవీ ప్రాంతాన్ని జల్లెడు పడుతున్న భద్రతా బలగాలకు మావోయిస్ట్ లేఖ ఒక క్లూని ఇచ్చినట్లు ఐనది, దాంతో భారీ స్థాయిలో భద్రతా బలగాలు కర్రెగుట్టల చుట్టూ మోహరించి మావోయిస్టులకు గురి పెట్టేందుకు గన్ లోడ్ చేసి సిద్ధం అయ్యారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో అంటూ ఉత్కంఠతర రేకెత్తించిన కగార్ ఎన్కౌంటర్లు తో మావోయిస్ట్ పార్టీ కి మొదటి చిక్కు వచ్చి పడింది , నువ్వు ఊరు వెంకటాపురం కర్రెగుటల ప్రాంతంలో అమాయక ప్రజలు ఐ ఈ డి బాబు తొక్కి మరణించడంతో మావోయిస్ట్ లు ఒక లేఖ వదిలారు ,ఆ లేఖలో కర్రెగుటల సమీప ప్రాంతంలో ప్రజలను హెచ్చరిస్తూ కర్రెగుటల చుట్టూ ఐ ఈ డి బాంబులు అమర్చాం అటవీ ప్రాంతంలో అడుగడుగునా భూబి ట్రాప్ ఏర్పాటు చేసాము అంటూ మావోయిస్టులు లేఖ వదిలిన సమయం నుంచి అందరి కన్ను కర్రెగుట్టల వైపే మళ్ళింది అనేది జగమెరిగిన సత్యం, ఆపరేషన్ కగార్ పేరుతో సవాలుగా తీసుకున్న భద్రతా బలగాలు భారీగా మోహరించి అభిబేజ్యమైన కొండలను వెక్కుతూ మావోయిస్టుల జాడ వెతికే ప్రయత్నంలో మావోయిస్టు గుహలు, భారీ ఆయుధాలను, ఆయుధాలు తయారు చేసే గుహలలో ఏర్పాటుచేసిన ఫ్యాక్టరీలను వ్యాయ ప్రయాసలతో భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు,ఎందుకు ఎండి , వానకు తడిసి జవాన్లు అలసి వేల సంఖ్యలో షిఫ్ట్ ల వారిగా ఆరోగ్యాన్ని ప్రాణాలను లెక్క చేయక అడుగులు ముందుకు వేసారు , భద్రతా బలగాలు భయానక ఉత్కంఠ వాతావరణాన్ని సృష్టించారు దానితో కాల్పుల విరమణ అంటూ మావోయిస్టు పార్టీ లేఖలు విడుదల చేసిన బేకాతర్ చేస్తూ భద్రతా బలగాలు కగార్ ఆపరేషన్ ను ముందుకు తీసుకువెళ్లాయి దీంతో చేసేది లేక మావోయిస్టు పార్టీ ఒక బెట్టు దిగి వచ్చే పరిస్థితి ఏర్పడింది, ఆపరేషన్ కగార్ లో కీలక మావోయిస్టు నేతలు నేలకొరగడం తో మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వారికి కగార్ కంగారు పుట్టించింది, లొంగుబాటు శరణ్యం అంటూ మావోలు లొంగుబాటు బాట పట్టి వారి వారి దళలతో ఆయుధాలతో మావోయిస్టులు లొంగుబాటు పరంపర కొనసాగించారు, ఈ ఘటనలతో తెలంగాణ ఛత్తీస్గఢ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులలో ఉన్న మావోయిస్టు పార్టీ పూర్తిగా బలహీన పడింది,పోలీస్ బలగాలు ఎక్కడికక్కడ బందోబస్తు చేస్తూ అనుమానితులను ఆరా తీస్తు , మిగిలిన మావోయిస్టుల కోసం డేగ కన్నులతో డ్రోన్లు ఆకాశం లో విహరిస్తు మావోయిస్టుల కదలికలు కనిపెడుతున్నాయి

### నాడు కర్రెగుట్టలలో బాంబులు అనే లేఖ తోనే మావోయిస్టు ఊహించని కష్టాలు ఎదురయ్యాయా..!

అంటే నిజమైన చెప్పాలి మావోయిస్టులు అసలు ఎందుకు కర్రె గుట్టలలో ఐ ఈ డి బాంబులు అమర్చం అంటూ ఎందుకు ఈ క్లూ ఇచ్చారు , ఇదంతా నాడు హిడ్మా వ్యూహమా లేక ప్రజా రక్షణ కోసం అటుగా రాకూడదని అమాయక గిరిజనులు బలికాకుడదనీ తెలియజేశారా, లేదా కాల్పుల విరమణకు స్పందిస్తున్నారు కదా అంటూ తమ జోలికి భద్రతా బలగాలు రారేమో అనుకొని మావోయిస్టు పార్టీ తప్పుడు ఆలోచన చేసుకుందా! కాల్పుల విరమణ కు సిద్ధంగా ఉన్న మావోయిస్టులను ఏరివేస్తూ అనుకున్న లక్ష్యం కోసం కేంద్ర హోం శాఖ వేగంగా కార్యారూపం దాల్చి డెడ్లైన్ కోసం ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్ట్ డెడ్ బాడీలను అటవీ ప్రాంతం నుంచి తీసుకొచ్చిది, కర్రెగుట్టల ప్రస్తావనతో మావోయిస్టుల ఉనికి చేజేతులారా తెలియజేసుకున్న రా ! అనేది ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది,.

### అటవీ ప్రాంతంలో మిగిలి ఉన్న మావోయిస్టుల పరిస్థితి ఏంటి..?

అటవీ ప్రాంతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధమవుతున్న కనబడితే కాల్పులు జరుగుతాయని బిక్కుబక్కుమంటూ ఉన్న కొద్ది మంది మావోయిస్టులు లొంగిపోయేందుకు మార్గాలు అనువశిస్తున్నట్లు తెలుస్తుంది , ఏ క్షణం ఏం జరుగుతుందో మరి కొద్ది



రోజుల్లో ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకనుంది వంద శాతం మావోయిస్టులు లొంగి పోయారా అంటే చెప్పలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రం నుంచి అతి కొద్ది మంది మావోయిస్టులు మాత్రమే ఈ జాబితాలో ఉన్నట్లు తెలంగాణ డిజిపి శశిధర్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే అయితే అధికారిక లెక్క ప్రకారం అతి తక్కువ మంది మావోయిస్టు ఉన్నారని చెబుతున్నప్పటికీ ఇంకా లొంగిపోవాల్సిన వారు దళ సభ్యులు లెగిపోయేందుకు మార్గాలను అన్వేషిస్తున్నారు,

### తెలంగాణ సీఎం సమక్షంలో మొన్న, రేపు అమిత్ షా ముందు లొంగుబాటు

భద్రతా బలగాల వ్యూహం నుంచి తప్పించుకునే అవకాశం లేని పరిస్థితి మావోయిస్టులకు ఏర్పడింది, ఎటు చూసినా డేగ కన్నులతో శాటిలైట్ ద్వారా అధునాతన టెక్నాలజీతో హెలికాప్టర్లతో డాగ్ స్క్వాడ్ లతో ముందుకు సాగుతున్న భద్రతా బలగాల వ్యూహం ఫలిస్తే మావోయిస్టుల పరిస్థితి ఏంటి..? మావోయిస్టుల మరణ శాసనానికి ముహూర్తం ఖరారైనట్టేనా ..! చిక్కడు దొరకడు అంటూ వార్తలతో సంచలనాలను సృష్టించిన హిడ్మా లాంటి ఖరుడు కట్టిన మావోయిస్ట్ నే మట్టు పెట్టిన కేంద్ర బలగాలు మిగిలిన మావోయిస్టులను ఏరి పారేయడం పెద్ద పనేంకాదు ..! లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టు రాష్ట్రాల ఉన్నత అధికారులు పునరావాసం కల్పించడంలో లొంగుబాట్ల పర్వం కొనసాగించారు, ఐతే మావోయిస్టులు కూడా మరేదైనా చక్ర వ్యూహం పన్ని భద్రత బలగాల కళ్ళు కప్పి ఏదైనా ప్రణాళిక రచించారా అనేది అందరి మనసులలో పలు ఆలోచమాలను రేకెత్తిస్తున్నాయి , నిజంగానే కర్రెగుటలో ఇంకా ఎంతమంది మావోయిస్టులు ఉన్నారు..! లేక మావోయిస్టు ల దారి మళ్లించేందుకు భద్రతా బలగాలు మళ్ళీ కర్రేగుట్టల ప్రస్తావన తెరపైకి తెచ్చారా..! మరి కొద్ది రోజుల్లో కర్రెగుట్టల కథ సమాప్తం కనుందా.. మావోయిజం అంతమై కేంద్ర హోం శాఖ వ్యూహం ఫలించానుందా.., భద్రత బలగాల అంతిమ యుద్ధం తో దశాబ్దాల చరిత కలిగిన మావోయిజం మరికొద్ది రోజుల్లో కనుమరుగైపోనుందా అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరిని తన్మయానికి, ఆలోచనకు గురిచేస్తున్నాయి.

# రైతులకు అవకాశం.. సిరిపురం అలయ భూములు కౌలు వేలం

## దేవాదాయ శాఖ ఇంచార్జ్ ఈవో శాంత్ కుమార్

మర్పల్లి మార్చ్ 09 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో గల శ్రీ సంగమేశ్వర (మార్కండేయ) స్వామి ఆలయానికి చెందిన భూముల కౌలు హక్కులను బహిరంగ వేలం ద్వారా ఇవ్వనున్నట్లు దేవాదాయ శాఖ మర్పల్లి మండల ఇంచార్జి కార్యనిర్వహణాధికారి శాంత్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ఆలయం ప్రాంగణంలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఆలయానికి చెందిన సర్వే నెం. 280లో 2 ఎకరాలు 14 గుంటలు, సర్వే నెం. 335లో 9 ఎకరాలు 18 గుంటలు, సర్వే నెం. 336లో 5 ఎకరాలు 37 గుంటలు కలిపి మొత్తం 17 ఎకరాలు 29 గుంటల భూమిని కౌలు హక్కుగా రైతులకు ఇవ్వనున్నారు. ఈ భూములను 2026--27 మరియు 2027--28 సంవత్సరాలకు రెండు సంవత్సరాల కాలపరిమితికి, అనగా 1 ఏప్రిల్ 2026 నుండి 31 మార్చి 2028 వరకు వ్యవసాయం చేసుకునేందుకు మాత్రమే కౌలు హక్కుగా అందజేయనున్నట్లు తెలిపారు.ఈ బహిరంగ వేలం పాట దేవాదాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన రైతులు, వ్యవసాయదారులు ముందుగా రూ.5,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. వేలం పాటలో భూమి తీసుకోని వారికి డిపాజిట్ మొత్తాన్ని తిరిగి వాపసు ఇవ్వబడుతుందని వివరించారు.కావున ఆసక్తి గల రైతులు, వ్యవసాయదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ వేలం పాటలో భాగస్వాములు కావాలని దేవాదాయ శాఖ మండల ఇంచార్జి కార్యనిర్వహణాధికారి శాంత్ కుమార్ కోరారు.

### చదువుతోనే ఉన్నత శిఖరాలకు నైపుణ్యతతోనే

# ఉపాధి అవకాశాలు

### -లక్కారం జెడ్పీ పాఠశాల విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణులైన మండల టాపర్స్‌కి 5000, జిల్లా టాపర్స్‌కి 10000 బహుమతి



ఉట్నూర్, మార్చి 09, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలోని ాూజ లో విద్యార్థులతో ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నూతన కోర్సులను ప్రారంభించారు, విద్యార్థులు చేసిన అసైన్మెంట్స్ నీ తిలకించారు. ఎమ్మెల్యే బోజ్జు పటేల్ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థులకు త్వరగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ ాూజ లు నైపుణ్యత కల్పించడంలో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ప్రతి ఒక్కరు స్కిల్ నేర్చుకోవడానికి కోర్సు పూర్తిచేస్తేనే ఉపాధి అవకాశాలు త్వరగా వస్తాయ్ అన్నారు. అలాగే లక్కారం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 9.5 గ్రేడ్స్ దాటిన వారికి 2500, మండల స్థాయిలో టాపర్ కి 5000, జిల్లా టాపర్ 10000 రూపాయలు బహుమతి ఇస్తాను అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

### మహిళలను గౌరవించే సమాజమే అభివృద్ధి చెందుతుంది : సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 8 (విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహదేవపురం డివిజన్‌లోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్స్ డే వేడుకల్లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి తో కలిసి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ మహిళల గౌరవం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. "ఎక్కడ స్త్రీలను గౌరవిస్తారో అక్కడ దేవతలు నివసిస్తారు. స్త్రీలకు గౌరవం ఉన్న కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుంది. మహిళలను గౌరవించే చోట శాంతి, సంతోషం, సిరిసంపదలు ఉంటాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీ-బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య, డాక్టర్ నవ్య, సరితతో పాటు మహిళా కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి - సర్పంచ్ లపంగి నరసింహ

మర్రిగూడ, మార్చి 9 : విజన్ ఆంధ్ర తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. అందువల్ల గ్రామ ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, బట్ట సంచులు మరియు పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను ఉపయోగించాలని సూచించారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయ కులు తదితరులు పాల్గొన్నారు.



## సముద్రాల బాలవికాస కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 9 : సిద్దిపేట జిల్లా కోహెడ మండలం సముద్రాల గ్రామంలో ఇందిరనగర్ కాలనీలో బాలవికాస్ కమిటి ఆధ్వర్యంలో మహిళదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సభ్యురాలు వేల్పుల బాలమణి ఆధ్వర్యంలో మహిళమణులకు శాలువాలతో సన్మానించడం జరిగిందన్నారు.గ్రామంలోని మహిళలు ఒకరికొకరు అంతర్జాతీయ మహిళ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మహిళలు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ముందుకు సాగాలని, కుటుంబ సమస్యలు పరిష్కరించుకుంటూ ఆర్థికంగా ఎదగాలని, గ్రామంలో ప్రతి సమస్యను సామరస్యంగా మహిళలు పరిష్కరించుకోవాలని, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మహిళలందరి కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై మూడు దశల పోరాటం

### ప్రభుత్వ మొండి వైఖరిపై టీఎస్ యుటిఎఫ్ ఆందోళన

టేకులపల్లి, విజన్ ఆంధ్ర మార్చి 9 : కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు కేజీబీవీ , పట్టణ గురుకుల పాఠశాలలు (యు ఆర్ ఎస్) మరియు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీ ఎస్ యుటి ఎఫ్ ) ఆధ్వర్యంలో మూడు దశల పోరాటం చేపట్టనున్నట్లు మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నా ఉద్యోగులకు తగిన వేతనాలు అందడం లేదని, గతంలో చేసిన పోరాటాల సమయంలో అధికారులు ఇచ్చిన హామీలు కూడా ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం



29 రోజుల పాటు జరిగిన సమ్మె సందర్భంగా ఉపముఖ్యమంత్రితో జరిగిన చర్చల్లో అంగీకరించిన అంశాలు కూడా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు.ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోగా పోరాడుతున్న ఉద్యోగులను కక్షసాధింపు చర్యలతో ఇబ్బందులకు గురి చేయడం తగదని, వెంటనే స్పందించి ఉద్యోగులకు తగిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎస్ఓలను ప్రిన్సిపల్స్‌గా, పీజీసీఆర్‌టీలను జేఎల్‌లుగా, సీఆర్‌టీలను, పీఈటీలు, సీఆర్‌పీలను ఎస్ఏలుగా పరిగణించి కనీస మూల వేతనాలు చెల్లించాలని, ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే కేర్ టేకర్లను నియమించి రాత్రి కాపలా డ్యూటీల నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కోసం మూడు దశల పోరాటంలో భాగంగా మార్చి 9న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు

మార్చి 16న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే మార్చి 20న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తామని టీఎస్ ఈటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్ సింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరికుమార్, ఉపాధ్యక్షుడు మాన్సింగ్, కేజీబీవీ ఎస్ఓ సంతు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బడ్జెట్ సమావేశాల్లోపే సమస్యలపై సానుకూల నిర్ణయాలు తీసుకుని, ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డ్‌లో కనీస వేతనాలకు సరిపడా నిధులు ప్రతిపాదించాలని కోరారు. లేనిపక్షంలో సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ గోసుల రాజేష్



నడిగూడెం మార్చ్09 (విజన్ ఆంధ్ర) : నడిగూడెం మండల పరిధిలోని చెన్నకేశవపురం గ్రామ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్లో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం పంపిణీ చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు అందించే పాలు గుడ్లు పౌష్టికాహారం పట్ల ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రంలో సదుపాయాలు కల్పించాలని అన్నారు. అనంతరం అంగన్వాడీ పిల్లలు, గర్భిణీ స్త్రీల తో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పప్పుల భాగ్యమ్మ, అంగన్వాడి పిల్లలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు

# శివన్నగూడెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మర్రిగూడ మార్చి 09 విజన్ ఆంధ్ర : మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్రిగూడ మండల తహసీల్దార్ జె. శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి మాట్లాడుతూ మహిళలను సమాజంలో గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు అబలలు కాదని, వారు ఒక గొప్ప శక్తి, ఆదిపరాశక్తి అని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు మహిళలను సన్మానించి అభినందించారు.

అదేవిధంగా తహసీల్దార్ జె. శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, ఎంఈఓ శారద మాట్లాడుతూ మహిళల సాధికారతకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరాజ్యం,




గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వెటర్నరీ డాక్టర్ యమునా, యునాని డాక్టర్ బాలకృష్ణ,గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ సబితా యాదగిరి రెడ్డి, ఉపసర్పంచ్ జంగిలి శాంతమ్మ,మల్లయ్య, చిట్యాల రంగారెడ్డి, ముడిగే నర్సింహా,వార్డ్ మెంబెర్స్, రవీందర్ రెడ్డి, జగతి రెడ్డి, ఊరిపక్క మహేందర్, పంగ యాదయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 9 : టేకులపల్లి మండలంలోని పశువుల ఆరోగ్య రక్షణ కోసం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మార్చి 10, 2026 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు మూడు నెలలు పైబడిన పశువులకు టీకాలు వేయనున్నట్లు వెల్లడించారు.మండలంలోని పశుపోషకులు తమ పశువులను గ్రామాల్లో నిర్వహించే టీకా కార్యక్రమానికి తీసుకువచ్చి తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామానికి సంబంధించిన టీకా కార్యక్రమం తేదీని ఒక రోజు ముందుగా సంబంధిత గ్రామ సర్పంచ్ ద్వారా తెలియజేస్తామని తెలిపారు.పశువులను ప్రమాదకర వ్యాధుల నుండి రక్షించడానికి ఈ కార్యక్రమంలో అందరూ సహకరించాలని టేకులపల్లి మండల పశువైద్య శాఖ అధికారులు కోరారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పెన్ పహాడ్, మార్చి 9(విజన్ ఆంధ్ర ): మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చీదేళ్ళ లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి గా పరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మండల విద్యాధికారిగా బి వర్షిత, ప్రధానోపాధ్యాయులుగా కె తేజశ్రీ,ఉపాధ్యాయులుగా డి జ్యోషిత, .ఆర్విక, కె గోపికృష్ణ డి అన్వేష్,ఎల్ నిహార్ బాబు ఎం మణితేజ,బి సాయిధరణ్, తరుణ్, కె గోపిచందు ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం మొగిలి సావిత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన ఎలా ఉంటుందో స్వయనుభవం ద్వారా తెల్సుకుంటారు. ప్రాథమిక ప్రాథమిక తరగతులలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల మనసులో చదువు పై ఆసక్తి కలుగుతుంది గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమం చేయడం వల్ల ఉపాధ్యాయుల యొక్క తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ఏ ఏ పి సి, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో



ఉపాధ్యాయులు, శీలం రాములు కొప్పుల శోభ, ఆర్తి సరిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికలో భాగంగా హుస్నాబాద్ లో 5కే రన్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 9 : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో 5 కే రన్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు కార్యక్రమాలు చేస్తుందని,సోమవారం రోజున 5 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు.మనం అనారోగ్యానికి గురి కాకుండా మనం నివసించే ప్రాంతాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,గ్రామ పంచాయతీ,నగర పాలక ప్రజా ప్రతినిధులు ఇందులో భాగస్వాయమై ప్రజలను చైతన్యపరచాలన్నారు.అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి హుస్నాబాద్ మున్సిపాలిటీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని,హుస్నాబాద్ స్వచ్ఛత కార్యక్రమంలో పాలకవర్గం తీసుకున్న ఏ కార్యక్రమంలో అయినా ప్రజలంతా పాల్గొనాలన్నారు.ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలు , వార్డుల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు , ఉదయం లేవగానే శారీరక వ్యాయామం చేయాలని,మన ఇళ్లల్లో పాడైపోయిన టీవీ , ఫ్రిడ్జ్ ,వాషింగ్ మిషన్స్ ఇలా ఈ వ్యర్థాల సేకరించి రీసైక్లింగ్ పంపించాలన్నారు.ఖాళీ స్థలాల్లో నీళ్ళు నిల్వ ఉండి దోమల బెడదకు కారణమవుతున్నాయని, వాటిని నివారించాలన్నారు. ప్రతి రోజొక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 99 రోజుల పాటు ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజలకు

## గురుకుల హాస్టల్ లో విద్యార్థులచే కలిసి భోజనం చేసిన మంత్రి

## నిర్మాణంలో ఉన్న 250పడకల ఆసుపత్రి పరిశీలన ఏడాదిలో పూర్తి చేయాలి

## బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



అవగాహన కల్పించాలన్నారు.డ్రింకింగ్ వాటర్ సమస్య, డ్రైనేజీ ఇతర ఏ సమస్యలు ఉన్న మున్సిపల్ నుండి పరిష్కారం అవుతాయన్నారు.రాబోయే వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి.. ఆరోగ్యంగా ఉండేలా వైద్య పరీక్షలు నిర్వహించాలని,క్రీడల నిర్వహణ,యువజన కార్యక్రమాలు చేయాలన్నారు.జూన్12 వరకు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో హుస్నాబాద్ నియోజకవర్గం అగ్రగామిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు. సోషల్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో భోజనం విద్యార్థులచే భోజనం చేసిన మంత్రి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బాలికల సోషల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ తనిఖీ చేశారు.మెనులో ఉన్న వంటకాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. క్యూ లైన్ లో నిల్చొని విద్యార్థులచే కలిసి మంత్రి భోజనం చేశారు.

**నిర్మితమవుతున్న 250పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నిర్మితమవుతున్న 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.జీ+5 లో ఒక్కో ఫ్లోర్ 30 వేల చదరపు అడుగులతో అధునాతన సాంకేతిక టెక్నాలజీతోఆసుపత్రి నిర్మితమవుతున్నదన్నారు. ఇప్పటికే పిల్లర్ల దశకు ఆసుపత్రి చేరుకున్నదని వచ్చే ఏడాదిలోపు హాస్పిటల్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.హాస్పిటల్ భవన నిర్మాణంలో పలు అంశాలపై అధికారులకు మంత్రి సూచించారు.

## అభివృద్ధి పనులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 09, (విజన్ ఆంధ్ర) : జిపి భవనం, సీసీ రోడ్లు, మహిళా భవన అభివృద్ధి పనులు మంజూరు చేయాలని చిల్పూర్ మండలం పల్లగుట్ట, వెంకటేశ్వర పల్లి గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి వినతిపత్రం అందజేశారు. సోమవారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి సమస్యలను వివరించారు. వెంకటేశ్వరపల్లిలో గ్రామపంచాయతీ భవనం, సిసి రోడ్లు, పల్లగుట్ట గ్రామంలో మహిళా భవనం నిర్మించాలని కోరారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో మొక్కల కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, వెంకటాద్రి పేట మాజీ ఎంపిటిసి వెన్నకూస కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దామరకుంటలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



### నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యం - సర్పంచ్ పత్తి నర్సింలుయాదవ్

మర్కుక్, మార్చి 09 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మనిషా రాజు గృహప్రవేశం సోమవారం ఘనంగా నిర్వహించారు, ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పత్తి నర్సింలుయాదబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యమని దామర కుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా వస్తాయని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్, వార్డ్ సభ్యులు, నాయకులు రమేష్ యాదవ్, సంజీవ్, ప్రభు, రమేష్, బాల నరసింహులు భానుచందర్ బాలరాజు లక్ష్మయ్య బాలరాజును ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత విషయంలో ప్రజలందరూ సహకరించాలి

**- సర్పంచ్ కొమ్ము కృష్ణ పిలుపు**

**- అయ్యప్పస్వామి దేవాలయ పరిసరాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం.**



నందిగామ:మార్చ్ 09(విజన్ ఆంధ్ర న్యూస్):పరిశుభ్రత విషయంలో ప్రజలందరూ సహకరించాలని,ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ పిలుపు నిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యప్పస్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం చుట్టారు.ఆలయ పరిసరాల్లో చెత్త,చెదారం,పిచ్చి మొక్కలును శుభ్రం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, కిట్టు, నాయకులు ఎర్రగారి రమేష్,అగ్గి సురేష్ గౌడ్ దాసు,పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 09, (విజన్ ఆంధ్ర) : వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణంలో పర్యటించి పలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని సందర్శించి ఆసుపత్రి పరిసరాలు, మందులు, టాయిలెట్స్, వార్డు నిర్వహణ ప్రతీ అంశాలను పరిశీలించారు. అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ వైద్యం తీసుకుంటున్న రోగులను యోకక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ వైద్య అధికారులతో మాట్లాడుతూ ఎక్స్ రే, డయాలసిస్ సేవలను కూడా వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రిని పరిశీలించి ఇప్పటి వరకు ఏ పనులు పెండింగ్ లో ఉన్నాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించి ప్రతీ గది నిర్వహణని పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత మీద మున్సిపల్ కమిషనర్ కి పలు విషయాలను తెలిపారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, వార్డు సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య అధికారులు, ఆర్అండ్ బి అధికారులు, మున్సిపల్ కమిషనర్ తాటికొండ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- గ్రామం పరిశుభ్రత విషయంలో ప్రజలందరూ సహకరించాలి.**

**- వెంకమ్మగూడా సర్పంచ్ గొర్లపల్లి అశోక్.**

**- వెంకమ్మగూడలో 99రోజుల ప్రణాళికకు శ్రీకారం.**



నందిగామ:మార్చ్ 09(విజన్ ఆంధ్ర న్యూస్) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,గ్రామం పరిశుభ్రత విషయంలో ప్రజలందరూ సహకరించాలని వెంకమ్మగూడా సర్పంచ్ గొల్లపల్లి అశోక్ గ్రామప్రజలకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన
ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడా గ్రామంలో స్థానిక సర్పంచ్ గొల్లపల్లి అశోక్ గ్రామపంచాయతీ, అంగన్ వాడి పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వార్డుప్రజలు తనపై నమ్మకంతో సర్పంచ్ గా అవకాశం ఇచ్చారని,వారిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామంలో సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు.పరిశుభ్రత విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి చెత్తను చెత్త బండిలోనే వేయాలన్నారు.ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం అంగన్ వాడి భవనాన్ని పరిశీలించి,పలు సూచనలు,సలహాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ వడ్డె యాదయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,వార్డుసభ్యులు గుండాల శ్రీనివాస్, తీగాపురం సునీత రాజు,గొర్లపల్లి స్వప్న విజయ్ కుమార్,ఎర్రమొల జగన్,గుండాల మనీలరవి,చిర్ర నరసింహ,ఆశ కార్యకర్తలు జయమ్మ,అంగన్ వాడి ఉపాధ్యాయురాలు మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గాజుల రామారం సర్కిల్‌లో ప్రజావాణి – టౌన్ ప్లానింగ్ సమస్యలే అధికం

**మొత్తం 8 వినతులు స్వీకరణ -- సంబంధిత విభాగాలకు పంపించిన అధికారులు**

కుత్బుల్లాపూర్, మార్చి 9 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని సిఎంసి గాజుల రామారం సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తం 8 వినతిపత్రాలు అందగా, వాటిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సమస్యలే నమోదయ్యాయి. టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన 5 ఫిర్యాదులు, ఎలక్ట్రికల్ విభాగానికి 1, ఇంజినీరింగ్ విభాగానికి 2 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. అందిన వినతులను పరిశీలించి, సంబంధిత విభాగాల అధికారులకు పంపించామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆడబిడ్డ వివాహానికి పదివేల పదహార్లు అందజేత

చిట్యాల మార్చ్ 09(విజన్ ఆంధ్ర) ; చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామ సర్పంచ్ గా కాటం వెంకన్నను గెలిపిస్తే గ్రామంలో ప్రతి ఇంటి ఆడబిడ్డ వివాహానికి పది వేల పదహార్లు ఇస్తానని హామీ ఇచ్చిన భూ సమేత తిరుమలనాథ స్వామి ఆలయ చైర్మన్ ఒర్సు రాజు ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో నూతి శ్రీను కుమార్తె జ్ఞానేశ్వరి వివాహానికి రూ10,016/- లు గ్రామ సర్పంచ్ కాటం వెంకన్న చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒర్సు సైదులు,11వ వార్డు సభ్యులు కురు యాదయ్య ఏర్పుల నరసింహ గంటి నరేష్ నూతి వెంకటేశం కంట పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మర్రిగూడ: మార్చి 09 విజన్ ఆంధ్ర తెలంగాణ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మర్రిగూడ మండలంలోని పశువులకు గాలికుంటు (ఫుట్ అండ్ మౌత్) వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈ నెల మార్చి 10, 2026 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచితంగా టీకాలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

గాలికుంటు వ్యాధి ఒక వైరస్ కారణంగా పశువులకు వస్తుందని అధికారులు తెలిపారు. ఈ వ్యాధి సోకినప్పుడు పశువులకు తీవ్ర జ్వరం రావడం, నోటిలో మరియు గిట్టల మధ్య పుండ్లు ఏర్పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీని వల్ల పశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గి పశుపోషకులకు ఆర్థిక నష్టం కలుగుతుంది.

గ్రామాల వారీగా టీకాల కార్యక్రమం షెడ్యూల్

మార్చి 10 -- మార్చి 12: మర్రిగూడ, శివన్నగూడ

మార్చి 13 -- మార్చి 14: ఇందుర్తి, బట్లపల్లి

మార్చి 16 -- మార్చి 18: వట్టిపల్లి, రాంరెడ్డిపల్లి

మార్చి 20 -- మార్చి 23: కొందూరు, లెంకలపల్లి

మార్చి 24 -- మార్చి 25: తమ్మడపల్లి, వెంకపల్లి

మార్చి 27 -- మార్చి 31: ఎరగండ్లపల్లి, సరంపేట

ఏప్రిల్ 1 -- ఏప్రిల్ 4: తిరుగండ్లపల్లి, కుదాస్పల్లి

ఏప్రిల్ 6 -- ఏప్రిల్ 9: దామెర భీమనపల్లి

మండలంలోని పశుపోషకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆవులు, గేదెలకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని మర్రిగూడ మండల పశువైద్యాధికారి డా. పి. సురేందర్ కోరారు

## ముస్తాబాద్ మండలంలో నూతన వార్డు సభ్యులకు ఐదు రోజుల ఓరియెంటేషన్ శిక్షణ

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని 11 గ్రామాలలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు జనరల్ ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం సోమవారం రోజు ప్రారంభమైంది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) లచ్చాలు ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం ఐదు రోజుల పాటు నిర్వహించబడుతోంది అని తెలిపారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీల నిర్వహణ విధానం, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల వివరాలు, గ్రామ స్థాయిలో పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని ఎంపిడిఓ లచ్చాలు సూచించారు. అలాగే గ్రామ పంచాయతీల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, శుభ్రత కార్యక్రమాలు, పన్నుల వసూళ్లు, గ్రామ సభల నిర్వహణ వంటి అంశాలపై కూడా అధికారులు వివరించారు. ఈ శిక్షణ ద్వారా వార్డు



సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా అవగాహన పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఐదు రోజులపాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి రోజు వివిధ అంశాలపై నిపుణులు వార్డు సభ్యులకు శిక్షణ అందించనున్నారు.

## అపరిచితులకు ఓటీపీలు చెప్పొద్దు..

### - డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### - గరిడేపల్లి ఎస్సై చలిగంటి నరేష్

గరిడేపల్లి, మార్చి 09 విజన్ ఆంధ్ర ఆధునిక కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ మహమ్మారి పట్ల విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ సూచించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో షీ-టీమ్స్, సైబర్ క్రైమ్, మరియు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు: లి సైబర్ భద్రత: బ్యాంకు వివరాలు, ఓటీపీలు అపరిచితులకు చెప్పకూడదని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. లి మహిళా రక్షణ: వేధింపులకు గురయ్యే మహిళలు, విద్యార్థినులు భయపడకుండా 8712686056 లేదా 100కు కాల్ చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

లి యువతకు మార్గదర్శనం: యువత చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

అనంతరం పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లన్న బృందం తమ ఆట పాటలతో సామాజిక రుగ్మతలపై విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి, వైస్ ప్రిన్సిపల్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవ వేడుకలు



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 09, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని రాఘవాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు జి అవంతిక డీఈఓ కె భవ్యశ్రీ, నిహారిక, అనుశ్రీ, సిరి, సందీశ్వర్, శివాజీలు ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మెరుగు క్రాంతి కుమార్ హాజరై విద్యార్థులను అభినందించి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ అనిల్, ఉపాధ్యాయులు మాధవి, విమలాదేవి, మల్లేశం, ముస్తాక్, ఉపసర్పంచ్ గుర్రపు నరసింహులు, వార్డు సభ్యులు అంబికాలత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రాధా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల బీమా నిబంధనలు సడలించాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ కే. హైమవతి అధ్యక్షతన జరిగిన హుస్నాబాద్ మండల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మండల స్థాయిలో వికేంద్రీకరిస్తూ,గ్రామస్థాయిలో కేంద్రీకరిస్తూ రూపొందించడం జరిగిందని అన్నారు. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మండలంలో అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ,, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పరిసరాల పరిశుభ్రత పైప్ల క్లియరెన్స్, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, సురక్షితంగా చేరుకోండి, సంక్షేమ కార్యక్రమాలు, పిల్లల భద్రత, డ్రగ్స్ కు నో, వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, విద్యాసంబంధ కార్యక్రమాలు, యువత, క్రీడలు, మహిళల అభివృద్ధి, సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ ఈ ప్రత్యేక పది అంశాలతో పాటుగా 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని అన్నారు.



వేసవికాలంలో తాగు నీటి సమస్యలు లేకుండా చూడాలి మంత్రి

ముఖ్యంగా వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీరు సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సర్పంచులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అన్ని త్రాగునీటి వనరులను పరిశీలించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లను చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని త్వరగా నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు వైద్య సేవల కోసం ప్రభుత్వంచే ప్రత్యేక జీవో తీసుకువచ్చానని ప్రైవేటు సురభి, ఆర్విఎం మెడికల్ కళాశాలలు, సిద్దిపేట ప్రభుత్వం మెడికల్ కళాశాల వారిచే ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు పీహెచ్సీల ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న 1700 మంది విద్యార్థుల సంఖ్యను 2500 పెంచాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహించాలని, హుస్నాబాద్ లో ఇప్పటికే క్రీడల కిట్స్ అందించామని, స్టేడియం నిర్మించామని, క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల బారిన యువత పడకుండా కృషి చేయాలన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యానవన పంటలు ముఖ్యంగా ఆయిల్ ఫామ్ పంటలలో రైతులను ప్రోత్సహించాలన్నారు. మహిళల అభివృద్ధికి ఆర్టీసీ ఉచిత ప్రయాణం, బ్యాంకు లింకేజీ రుణాలు, ఇందిరా మహిళా శక్తి తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చాలా దోహదం చేస్తుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఇది చక్కని అవకాశమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం సాహాస్ స్వచ్ఛంద సంస్థ వారు హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు మంత్రి గారి చేతుల మీదుగా ఉచితంగామైక్ సెట్లను అందించారు. పీఎం సూర్య ఘర్ మఫ్ట్ బిజిలి యోజన ప్రచార రథంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా,డివిజన్, మండల అధికారులు తదితరులు, తదితరులు పాల్గొన్నారు.

# సి.సి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ జటావత్ రవి నాయక్....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి09(విజన్ ఆంధ్ర); పెద్దవూర మండలం,చింతపల్లి గ్రామపంచాయతీలోని ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ జటావత్ రవి నాయక్ ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామంలో సి.సి రోడ్లు లేనిచోట చేసి రోడ్లు వేస్తున్నామని అన్నారు.రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు చేపడతాయని తెలిపారు.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెయ్యడానికి తగిన ప్రణాళికతో ముందుకు వెళ్తునట్టు చెప్పారు.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఏవైతే వాగ్దానాలు చేశారో వాటిని ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని అన్నారు.గ్రామానికి మౌలిక సదుపాయాల సంకల్పమే ధ్యేయంగా,గ్రామంలో మొరుగునీటి సమస్య లేకుండా ప్రతి వీధికి మురికి కాలువలను నిర్మిస్తామని అన్నారు.గ్రామపంచాయతీలోని ఏ వీధిలోనైనా సి.సి రోడ్డు లేకపోతే దాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీనిచ్చారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య యాదవ్ వార్డ్ మెంబర్లు కట్టబోయిన నరేష్ ఆడేపు సైదులు విష్ణుప్రియ బాలాజీ బాలు కమ్మి గ్రామ నాయకులు పంతు నాయక్ రమేష్ చినపాక రమేష్ గొర్ల మహేష్ యాదవ్ చందు జైహింద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం



చిట్యాల మార్చ్ 09(విజన్ ఆంధ్ర) ; చిట్యాల మండలంలో పలు గ్రామాలలో చిన్నకాపర్తి,పెద్ద కాపర్తి, బొంగుని చెరువు గ్రామాలలో ప్రజా పాలనలో భాగంగా మూడవరోజు ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పెద్ద కాపర్తి,చిన్న కాపర్తి,బొంగుని చెరువు సర్పంచులు సం.పో.అధ్యక్షులు కాటం వెంకన్న,ఆవుల సుందర్ యాదవ్,కట్ట ఆశయ్య లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి మూగజీవాలకు కలుగుతున్న నష్టాలను వి వివరించారు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం అరికట్టడంలో విద్యార్థులతోనే మొదలవ్వాలని ప్రతి ఒక్కరు తమ ఇళ్లల్లో పరిసరాలలో ప్లాస్టిక్ వాడకుండా చూడాలని కోరారు.బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించి చెత్తను నిర్ణీత ప్రదేశాలలో వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఉపసర్పంచులు ఓర్సు సైదులు, సామిడి సాయి కృష్ణారెడ్డి, జిల్లా మహిళా సంఘాల సమాఖ్య అధ్యక్షురాలు ఆవుల మాధవి, వార్డు మెంబర్లు దయాకర్ దేశపాక మధు,నాగరాజు,పల్లపు ప్రశాంత్, గుండమల్ల బిక్షపతి,కట్ట సంధ్య,పాటి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయురాలు చంద్రకళ అంగన్వాడీ టీచర్ కట్ట యాదమ్మ,మహిళా సంఘాల సభ్యురాలను పొలిమేర సౌజన్య,బొజ్జ జంగమ్మ, ఆవుల మమత,ఆవుల రేణుక, ఇందిరమ్మ, గ్రామ కార్యదర్శులు గౌతమ్, శ్రీధర్ రెడ్డి, తాటికొండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



గడ్డిపల్లి, మార్చి 10 విజన్ ఆంధ్ర : స్థానిక పీ.ఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

ఆకాశమే హద్దుగా ఎదగాలి: ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి
కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. విద్యార్థినులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆకాశమే హద్దుగా అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.

దేశానికి వెలుగులుగా నిలవాలి: ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డి. నాగరాజు
అనంతరం ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డి. నాగరాజు మాట్లాడుతూ.. సాధారణంగా మహిళలను ఇంటికి వెలుగు అంటారని, కానీ మహిళలు, విద్యార్థినులు ఈ దేశానికే వెలుగులు పంచే స్థాయికి ఎదగాలని కోరారు. మహిళా సాధికారతతోనే సమాజ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు. మహిళా సిబ్బందికి సన్మానం ఈ వేడుకల్లో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అయిన శైలజ, శాంతిప్రియ, సంధ్య, పార్వతి, లక్ష్మి తదితరులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేసింది. పాల్గొన్న వారు: ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, వెంకటేశ్వర్లు, డాక్టర్ కందుల శివకృష్ణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, వీరభద్రం, విష్ణువర్ధన్, చిన్న బాలయ్య, దామ్లా, మల్లికార్జున్ రెడ్డి, అక్బర్, అనిల్, రమేష్, వెంకటయ్య, శ్రీనివాస్ మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే రైతులకు యూరియా సరఫరా చేయాలి



## -యూరియా యాప్ తో... రైతుకు తప్పని తిప్పలు

చారకొండ,మార్చి 9(విజన్ ఆంధ్ర) యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయానికి 300ల బస్తాల యూరియా వచ్చింది.దీంతో వ్యవసాయ అధికారులు ఉదయం11గంటలకు ఆన్ లైన్ లో పెట్టడంతో బుకింగ్ చేసుకోవడానికి రైతులు ఉదయం 10 గంటలకే పీఏసీఎస్ కార్యాలయం వద్దకు వచ్చారు.11 గంటలకు ఆన్ లైన్ స్టార్ట్ కావడంతో రైతులు తమ సెల్ ఫోన్ లో యూరియా కోసం ఆన్ లైన్ చేసుకుంటున్న 30 సెకండ్లలోపే 300 బస్తాల యూరియా రైతులు బుక్ చేసుకున్నట్లు చూపించడంతో ఏమి చేయలేక వెనుదిరిగారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం పాత పద్ధతిలోనే రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు.యూరియా సకాలంలో దొరకక పోవడంతో తాము సాగు చేసిన పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాత పద్ధతిలో నే యూరియా సరఫరా చేయాలని రైతులు కోరారు.

# రామలక్ష్మణపల్లెలో నూతన రేషన్ దుకాణం ప్రారంభం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని రామలక్ష్మణపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని గ్రామ సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ఈ రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఆవునూర్ గ్రామ సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఆవునూర్ ఉప సర్పంచ్ నక్కల రాజు, మాజీ ఎంపీటీసీ ఆవునూర్ సౌల్ల లలిత (క్రాంతి), రామలక్ష్మణపల్లె ఉప సర్పంచ్ పాక రామస్వామి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు పాక రామస్వామి, గూడ రవీందర్ రెడ్డి, బోయిన స్రవంతి, పాక అనిల్, గూడ రమణ, పాక బాబు, దూస రత్నకుమారి, దమ్మ రవీందర్ రెడ్డి, రేషన్ డీలర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మరియు లబ్ధిదారులు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ మాట్లాడుతూ ఇంతకుముందు రామలక్ష్మణపల్లె ప్రజలు రేషన్ సరుకుల కోసం ఆవునూర్ గ్రామానికి వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పుడు గ్రామంలోనే రేషన్ దుకాణం ప్రారంభం కావడంతో ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అలాగే ఈ రేషన్ దుకాణం ఏర్పాటు చేయడానికి సహకరించిన సంబంధిత అధికారులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు సర్పంచ్ ఎల్లవ్వ కృతజ్ఞతలు తెలిపారు.

# ముధోల్ లో ద్విచక్ర వాహనం చోరి

ముధోల్: 09మార్చ్:విజన్ ఆంధ్ర. నిర్మల్ జిల్లా :ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ లోని సాయి మాధవ్ కాలనీలో ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. బాసర మండలంలోని కిరుగుల్ (కే) గ్రామానికి చెందిన బాధితుడు అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం .. పెండ్లి పత్రికలను పంచడానికి అక్క ఇంటికి వచ్చాడు. దీంతో ద్విచక్ర వాహనాన్ని ఇంటి వద్ద ఉంచాడు. రాత్రి 11:00 సమయంలో ముగ్గురు గుర్తుతెలియని దొంగలు ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసినట్లు సీ సీ ఫుటేజ్ లో రికార్డు జరిగింది. చోరీ అయ్యిన విషయాన్ని బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# అగ్రహారం తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

## - అగ్రహారం తండా సర్పంచ్ నేనావత్ లక్ష్మణ్ నాయక్



చారకొండ, మార్చి 09(విజన్అ ఆంధ్ర)అ గ్రహారం తండాని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని సర్పంచ్ నేనావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు.సోమవారం మండలంలోని అగ్రహారంతండాలో శ్మాసన వాటికలో ఏర్పాటు చేసిన సింగిల్ బోరు మోటరు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. తాగునీటి,పారిశుధ్య,విద్యుత్ తదితర మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉమరవినాయక్, రామల్,రఘు,జూమ్లా, సంతోష్, కోట్య, లక్పతి, దేవు, పీక, బాల్ రాం, కృష్ణయ్య,కుమార్, సేవ్య, లక్ష్మణ్, జబ్బార్, మల్లేశ్,రాంలాల్,దీప్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అరకొర వేతనాలతో ఎలా బతుకాలి?

**కేజీబీవీ,యు.ఆర్.ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన**

మర్పల్లి మార్చ్ 09 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేజీబీవీ, యు.ఆర్.ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో నీ కేజీబీవీ ముందు సోమవారం ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి డి. రవి మాట్లాడుతూ.. కేజీబీవీ, యు.ఆర్.ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా అరకొర వేతనాలతోనే విధులు నిర్వర్తిస్తూ తీవ్ర అన్యాయం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారి సేవలను వినియోగించుకుంటున్నప్పటికీ కనీస మూలవేతనం కూడా చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే కనీస మూలవేతనం అమలు చేసి ఉద్యోగుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని, వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గౌరవించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి. యాదయ్య, సిఆర్పీ పి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణం కోసం హిమాలయాల్లో తపస్సు

**రాచకొండ లోని బ్రీత్ మౌంటెన్ రిట్రీట్ ఆధ్యాత్మిక కేంద్రంలో అరవింద్ రెడ్డి జన్మదిన వేడుకలు**

సంస్థాన్ నారాయణపురం మార్చి9 విజన్ ఆంధ్ర : లోక కళ్యాణం కోసం బ్రీత్ మౌంటెన్ రిట్రీట్ ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకుడు పులసాని అరవింద రెడ్డి హిమాలయాల్లో తపస్సు ప్రారంభించారు. ఆయన జన్మదిన వేడుకలు రాచకొండలోని బ్రీత్ ఆశ్రమంలో సోమవారం నిర్వహించారు. మానవాళి సుఖశాంతుల కోసం, అరవిందుని సిద్ధాంతాల అమలు కోసం ఆయన చేపట్టిన తపస్సు విజయవంతం కావాలని ప్రార్థనలు చేశారు. బ్రీత్ ఆధ్యాత్మిక కేంద్రం మేనేజర్ సలాం ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ముధోల్:మార్చ్ 09:విజన్ ఆంధ్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముధోల్ ఎంపీడీవో (ఎఫ్ఏసీ) వి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయా కాలనీలో కొనసాగుతున్న మురికి కాలువల పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలో శానిటేషన్, చెత్తాచెదారం, లేకుండా చూసుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త ను వేరువేరుగా చేసి గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ లోనే చెత్తను వేయాలని సూచించారు. వేసవి కాలదృశ్య తాగునీటి కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.దీంతో కాలనీలో అపరిశుభ్రంగా ఉండకుండా తగు చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీకి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు విశ్వంబర్, విష్ణు ఉన్నారు.

## ముద్దనూరు మండలంలో హాఫ్ మూన్ మోడల్‌పై కేడర్లకు శిక్షణ

ముద్దనూరు, మార్చి 9 (విజన్ ఆంధ్ర)కడప జిల్లా ముద్దనూరు డివిజన్‌లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో భాగంగా హాఫ్ మూన్ మోడల్ పై కేడర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముద్దనూరు మండలం బొందలకుంట పంచాయతీ పరిధిలోని బొడుగువారిపల్లి గ్రామంలో రైతు రామయ్య వారి పొలంలో ఈ శిక్షణ మరియు ప్రదర్శన కార్యక్రమం జరిగింది.

అనంతపురంలో చీఫ్ టెక్నికల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన కేడర్లు, కడప జిల్లాలోని ప్రతి డివిజన్‌లో హాఫ్ మూన్ మోడల్‌ను అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అర్ధ చంద్రాకారంలో ఉండే ఈ హాఫ్ మూన్ మోడల్‌ను ముఖ్యంగా వర్షాధార భూములు, వాలుగా ఉన్న భూములు మరియు బీడు భూములలో అమలు చేయవచ్చని తెలిపారు. వాలుగా ఉన్న భూములలో వర్షపు నీరు బయటకు వెళ్లిపోవడం వల్ల సారవంతమైన మట్టి నష్టం జరుగుతుంది. ఈ హాఫ్ మూన్ మోడల్ ద్వారా వర్షపు నీటిని పొలంలోనే నిల్వ చేయడంతో పాటు సారవంతమైన మట్టిని కూడా సంరక్షించవచ్చనివివరించారు. ఈ విధానం ద్వారా భూమిలో తేమ నిలిచి



పంటలు సాగు చేయడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని, అలాగే భూమిలో ఉష్ణోగ్రత తగ్గింపుకు కూడా ఇది సహాయపడుతుందని తెలిపారు. దీని ద్వారా ఇప్పటివరకు బీడు భూములుగా ఉన్న భూములను తిరిగి సాగులోకి తీసుకురావడం సాధ్యమవుతుందని చెప్పారు. అలాగే ఈ హాఫ్ మూన్ మోడల్‌లో పత్తి, కంది, ఆముదం, సజ్జ, అనప వంటి పంటలను విత్తన గుళికలు తయారు చేసుకుని విత్తడం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ కాలం పాటు పంటలను సాగు చేసి మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దనూరు డివిజన్ కేడర్లు, ఐవీమీం మరియు చీఫ్‌రా మేరీ, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## హాల్ టికెట్లు ఆపితే సహించేది లేదు

ముధోల్:09మార్చ్:విజన్ ఆంధ్ర ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజు బకాయిల పేరుతో పదోతరగతి విద్యార్థుల హాల్ టికెట్లు ఆపితే సహించేది లేదని ఎన్ఎస్ యూఐ నాయకులు శశి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల తీరును మార్చుకోవాలని విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేయాలని హెచ్చరించారు. ఫీజులు పేరుతో విద్యార్థులకు హాల్ టికెట్లను ఆపడం అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెండింగ్ లో ఉన్న ఫీజుల విద్యార్థులకు హాల్ టికెట్లను నిరాకరించే అధికారం ఏ పాఠశాల యజమాన్యానికి లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తో ఆడుకోవద్దని హాల్ టికెట్లు వేధింపులకు గురిచేస్తే సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేయాలని కోరారు.



# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపండి

**జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా**

కడప,మార్చి 09 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు అధికారులు వారు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు

సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ సమావేశపు మందిరం నందు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీలు సమర్పించడం జరుగుతుందని వారికి నాణ్యమైన,సంతృప్తి స్థాయి లో పరిష్కారం చూపే విషయంలో అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ను ఇచ్చి నిర్వహిస్తోందని,ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు



తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. ఎండార్స్ మెంట్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.జిల్లా అధికారులు వారికి అందిన అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించి సమీక్షా చేయాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు.

1) కడపకు చెందిన షేక్ సలీమ్ గారు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. 2) కమలాపురం మండలం కలసపాడు గ్రామానికి చెందిన జి. అనంతనాయుడు గారు రేషన్ కార్డులో తమ కూతురు పేరును నమోదు చేయవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు. 3) కమలాపురం మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిన్న ఓబులేసు గారు కొత్త పైప్‌లైన్ కనెక్షన్ కోసం అర్జీ సమర్పించారు.

4) జమ్మలమడుగు మండలానికి చెందిన లక్కిరెడ్డి సాంబశివరెడ్డి రాస్తాకు సంబంధించిన భూ సమస్య ను పరిష్కరించవలసిందిగా అర్జీ సమర్పించారు.

5) పెండ్లిమర్రి మండలం గంగపేరూరు గ్రామానికి చెందిన మామిడి మురళి మోహన్ గారు తమ వ్యవసాయ భూమిలో బోరు అవసరార్థం విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు.

6) రాజంపేట మండలానికి చెందిన యం. మల్లికార్జున గారి తండ్రి ఆర్టీసీలో పని చేస్తూ స్వచ్ఛంద విరమణ (వాలంటరీ రిటైర్మెంట్) పొందారు. ఆయనకు పెన్షన్ మంజూరు చేసి త్వరితగతిన న్యాయం చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, కో-ఆపరేటివ్ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## "ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ పైన సర్టిఫికెట్ కోర్సు రెండవ బ్యాచ్ ప్రారంభం"

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ పైన రెండవ బ్యాచ్ ఈరోజు ప్రారంభించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి గారు మాట్లాడుతూ ఆధునిక జీవన విధానంలో కంప్యూటర్ విద్య అనేది తప్పనిసరి అని తెలిపారు. ఏ కోర్సు రెండు నెలలు ఉంటుందని, శిక్షణ అనంతరం విద్యార్థుల ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ సదవకాశాన్ని హుస్నాబాద్ ప్రాంత యువత అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ వి. చంద్రమౌళి కామర్స్ లెక్చరర్స్ రమేష్, శ్రీనివాస్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా నాయనా దేవి, జి. విజయ మరియు ఇతర అధ్యాపక బృందము విద్యార్థులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మాజీ ఉప సర్పంచ్ కీ"శే"మాలిపట్లోళ్ళ హుస్మాన్ పటేల్ తనయులు



అందోల్ /మెదక్ మార్చ్ 09(విజన్ ఆంధ్ర) : రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామంలో రంజాన్ మాసం ఉపవాసాల సందర్భంగా ఇఫ్తార్ విందును మాజీ ఉప సర్పంచ్ కీ"శే"మాలిపట్లోళ్ళ హుస్మాన్ పటేల్ తనయులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కుల మతాలకు అతీతంగా అందరు సోదర భావంతో కలిసి మెలిసి ప్రతి పండుగలు జరుకోవాలని అన్నారు. ఈ విందులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు,పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు,గ్రామ సర్పంచ్ ఆనందం,డాక్టర్ అక్బర్ అలీ, గ్రామ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,జర్నలిస్ట్ సంతోష్ రావు, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గౌలన్ బీ హుస్సేన్,వార్డు సభ్యులు ఖాజా పటేల్,సుభాష్ రావు, అయ్యుబ్,మైతాబ్ పటేల్,తాజోద్దీన్,యాదుల్,బాబు మియా,లాల్ పట్లోళ్ళ యూసుఫ్,రాజు,చంద్రయ్య,కుషాల్ రావు,ఆమెర్,మాలిపట్లోళ్ళ యాదుల్ పటేల్, జహిర్ పటేల్,దస్తగిరి,మాలిపట్లోళ్ళ షరీఫ్, యూసుఫ్ ఖాజా, ఖైసరి , అజ్జు,జావీద్, వాజీద్,బాబా, మైబు,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఇచ్చోడ మార్చ్ 09 (విజన్ ఆంధ్ర) : స్పెషలిస్ట్ మెగా ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఇచ్చోడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన సందర్శించారు. శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను, చికిత్సలను ఆయన పరిశీలించి సమీక్షించారు. మందుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, స్పెషలిస్ట్ వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

### విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది.......అగ్నిమాపక హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య.....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి09(విజన్ ఆంధ్ర); విద్యార్థులు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండటం వలన తమ చుట్టు పక్కల వారిని చైతన్యవంతులుగా చేసి ప్రమాదాలను నివారించవచ్చునని హాలియా అగ్నిమాపక శాఖాధికారి హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య అన్నారు. హాలియా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సోమవారం వెల్మగూడెం గ్రామంలోని సెయింట్ థామస్ స్కూల్ లో పాఠశాల ప్రిన్సిపల్ మార్టిన్ సమక్షంలో విద్యార్థులకు అగ్నిమాపక పరికరాలు,ప్రమాదాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ వినియోగించే పరికరాలను ప్రదర్శించారు. విద్యార్థులు వాటిని తిలకించి అవి ఏ విధంగా వినియోగిస్తారో అగ్నిమాపక అధికారులను తెలుసుకున్నారు. ప్రమాదాలకు కారణమయ్యే గాలి, మండే పదార్థం,వేడి ఈ మూడింటిలో ఒకదానిని కంట్రోల్ చేస్తే ప్రమాదాన్ని నివారించవచ్చున్నారు. అలాగే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తదితర ప్రమాదాలు ఏవిధంగా ఎదుర్కొవాలో తెలియజేశారు. అగ్నిమాపకశాఖ సిబ్బంది రమేష్ శంకర్ రాంరెడ్డి,జలెందర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యం

### ఐజ పట్టణంలో ఉత్సాహంగా 5కే రన్



అలంపూర్ మార్చి 9 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజా పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, మున్సిపల్ కమిషనర్ సైదులు, వైస్ చైర్మన్ మాల నరసింహులు, కలిసి 5కే రన్‌ను ఘనంగా ప్రారంభించారు..

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యకరమైన సమాజం కోసం మేము ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులు, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి అని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ సైదులు మాట్లాడుతూ

ఈ 5కే రన్ కేవలం పరుగు మాత్రమే కాదు, ఇది ప్రజలలో ఆరోగ్య చైతన్యాన్ని నింపే ప్రయత్నం. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని అన్నారు. పట్టణ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా అందరూ దృష్టి సారించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాస్టర్ సి మధు కుమార్ (న్యాయవాది)

## చంద్రవెల్లికి ఆలయానికి పూర్వవైభవం !

### - నందీశ్వరుడు,అభయాంజనేయ స్వామి విగ్రహాల పున:ప్రతిష్టాపన

### -సందర్శకులతో కిక్కిరిసిన పురాతన ఆలయాలు

మల్హర్, మార్చి 09 విజన్ ఆంధ్ర పెద్దపల్లి,భూపాలపల్లి రెండు జిల్లాల సరిహద్దుల్లోని మానేరు ఒడ్డున చంద్రవెల్లి పురాతన ఆలయాలకు పూర్వవైభవం వెల్లివిరిసింది. ఆలయాల అభివృద్ధికి కాకతీయ కాలంనాటి సమ్మక్క,సారలమ్మ రాణుల వలే ఆలయ చైర్మన్ ఇందారపు లక్ష్మీ, వైస్ చైర్మన్ చిలుక రాధికలు కంకణం కటుకున్నారు అనేలా అనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం శివలింగేశ్వర స్వామి ముందు నందీశ్వరుడు విగ్రహ పున:ప్రతిష్టాపన,శ్రీ మాల,విరామాల అభయఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ విగ్రహాలను పునప్రతిష్టపానలు చేశారు. ఈ వైభవాన్ని తిలకించడానికి తాడిచెర్ల, ఖమ్మంపల్లి,మంథని,గోదావరిఖని,ఓడేడ్,ముత్తారం,అడవిశ్రీరాంపూర్ తదితర గ్రామాలు,పట్టణాల నుంచి సందర్శలు అధికసంఖ్యలో హాజరయ్యారు. భక్తజనంతో పురాతనమైన చంద్రవెల్లి ఆలయాలు కిక్కిరిశాయి. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చల్లని తాగునీరు,పులిహోర ప్యాకేట్స్,స్వీట్స్,అరటి పండ్లు అందజేశారు.



## మన పాఠశాల - శుభ్రమైన పాఠశాల కరపత్రం విడుదల చేసిన పెద్దదొడ్డి గ్రామ సర్పంచ్ రామకృష్ణ

గద్వాల మార్చి 9 (విజన్ ఆంధ్ర) ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్లకల్ మండలం పెద్దదొడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు సమావేశమై విద్యాశాఖ ప్రచురించిన మన పాఠశాల– శుభ్రమైన పాఠశాల కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. పాఠశాల ప్రాంగణం, పరిశుభ్రత, ఆరోగ్యం, త్రాగునీటి వసతి, మౌలిక సదుపాయాలు, ఫర్నిచర్, రికార్డ్ నిర్వహణ,ఈ వ్యర్థాల నిర్వహణ, పర్యవేక్షణ వంటి అంశాలపై రోజువారి కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య వివరించడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని సర్పంచ్ రామకృష్ణ , ఉప సర్పంచ్ రాధ తిమ్మప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 9 (విజన్ ఆంధ్ర) బూర్గంపాడు బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి మండల అధ్యక్షురాలు భూక్య సుగుణ ఆధ్వర్యంలో మహిళా పాత్రికేయురాలు మేకల జ్యోతి కి ఘన సన్మానం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బూర్గంపాడు మండలం బూర్గంపాడు లో కాంగ్రెస్ పార్టీ బి బ్లాకు అధ్యక్షురాలు బర్ల నాగమణి మరియు మండల అధ్యక్షురాలు భూక్య సుగుణ వీరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా పాత్రికేయురాలు మేకల జ్యోతి నీ శాలువాతో సత్కరించిఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు. సారపాక సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్. మండల అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. మహిళా జర్నలిస్ట్ మేకల జ్యోతిని ఘనంగా సన్మానించారు. వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంగోత్ కుమార్‌కు ఎస్సై రామారావు చేయూత

కారేపల్లి,మార్చ్ 9(విజన్ ఆంధ్ర) కారేపల్లి గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన ఆంగోత్ కుమార్ కు కృత్రిమకాలికి అవసర నిమిత్తం రూ.25 వేలను వైరా ఎస్సై రామారావు చేయూతగా అందించారు.గిద్దెవారి గూడెంకు చెందిన అంగోత్ కుమార్ కారు డ్రైవర్ గా పనిచేస్తూ గత మూడేండ్ల క్రితం చీమలపాడు గ్యాస్ సిలిండర్ ప్రమాదములో కాలును కోల్పోయారు.ప్రభుత్వం నిమ్స్ ఆసుపత్రిలో అదునాతన కృత్రిమ కాలును అందించగా..అది ఇటీవల సిలికాన్ లైనర్ మరమ్మత్తులు ఆర్థిక స్తోమత లేక చేయించకపోవడంతో అవి పనిచేయకుండా పోవడముతో కాలు కదపలేక గత రెండు నెలలుగా డ్రైవింగ్ చేయకుండా ఇంటివద్దనే కాలం గడపవలసి వస్తుంది.ఇట్టి విషయాన్ని వైరా ఎస్సై రామారావుకి తెలపడంతో తన మిత్రుడు బోనకల్ కు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి వంశీ సహకారంతో కృత్రిమ కాలునీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కుమార్ ఎస్సై రామారావుకి కృతజ్ఞతలు తెలిపారు.

# లైసెన్స్డ్ భూ సర్వేయర్లకు న్యాయం చేయాలి

### -జిల్లా అధ్యక్షుడు కావటి మహిపాల్

### లైసెన్స్డ్ భూ సర్వేయర్లకు న్యాయం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు కావటి మహిపాల్

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న లైసెన్స్ భూ సర్వేయర్లను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డ ఇచ్చిన హామీలను నమ్మి తమ ప్రైవేట్ ఉద్యోగాలను వదిలి వచ్చిన సర్వేయర్లను ప్రభుత్వం నిరాశకు గురిచేసిందని వారు తెలిపారు.సోమవారం సిరిసిల్లలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి కేటీఆర్ ను జిల్లా వ్యాప్తంగా ఉన్న లైసెన్స్ భూ సర్వేయర్ల ప్రతినిధులు కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున సర్వేయర్లకు అండగా ఉంటామని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు.భూ భారతి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6,500 మంది విద్యావంతులను లైసెన్స్ భూ సర్వేయర్లుగా ఎంపిక చేసి శిక్షణలు ఇచ్చి పరీక్షలు నిర్వహించినప్పటికీ, ఇప్పుడు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.డిప్లొమా, బీటెక్ వంటి ఉన్నత విద్యలు పూర్తి చేసిన యువత ప్రభుత్వంలో ఉద్యోగం వస్తుందనే ఆశతో తమ ప్రైవేట్ మరియు ఐటీ ఉద్యోగాలను వదిలి వచ్చారని తెలిపారు.అయితే పనిలో చేరిన తరువాత వారికి కనీస వేతనం కూడా ఇవ్వకుండా ఎకరానికి కేవలం రూ.10 కమిషన్ మాత్రమే ఇస్తామని చెప్పడం విద్యావంతులైన సర్వేయర్లను అవమానించడమేనని అన్నారు. ఒక సర్వేయర్ ఏడాది పొడవునా కష్టపడి సుమారు రెండు వేల ఎకరాలు సర్వే చేసినా కేవలం రూ.20 వేలే ఆదాయం వస్తుందని పేర్కొన్నారు.మండల కార్యాలయాల్లో సర్వేయర్లను ఉచిత కూలీలలా ఉపయోగిస్తూ శ్రమదోపిడీ జరుగుతోందని ఆరోపించారు. గత ఏడాది కాలంగా సరైన పని లేకుండా, వేతనం లేకుండా దాదాపు 6,500 మంది సర్వేయర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ప్రభుత్వం కమిషన్ల పేరుతో సర్వేయర్ల జీవితాలతో ఆడుకోవద్దని, ఇచ్చిన మాట ప్రకారం వెంటనే గౌరవ వేతనం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని లైసెన్స్ భూ సర్వేయర్ జిల్లా అధ్యక్షుడు కావటి మహిపాల్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు వేతనాలు వెంటనే ఇవ్వాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావుకు వినతి పత్రం అందజేసిన

### జిల్లా సిఐటియు అధ్యక్షుడు ఉప్పేర నరసింహ.

గద్వాల మార్చి 9 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీప ర్లకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్ నరసింహారావు కి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు డిసెంబర్, జనవరి నెలలకు సంబంధించిన 2 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నుండి వేతనాలు విడుదల ఐనప్పటికీ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రతిసారి ఆలస్యంగా కార్మికులకు వేతనాలు అందజేస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ కొన్ని మండలాల ఎంఈవోలు వర్క్ డన్ పంపలేదని, దీనివల్ల వేతనాల విడుదలకు మరింత ఆలస్యమవుతుందని అన్నారు.పాఠశాలలకు నిధులు విడుదల చేసినా, అక్కడ మహిళా సంఘాల వల్ల కూడా ఆలస్యం అవుతుందని తెలిపారు.ఇప్పటికే అదనపు పనిభారాలతో ఇబ్బంది పడుతున్న



కార్మికులకు ఇచ్చే అతి తక్కువ వేతనాలను సైతం నెలల తరబడి పెండింగ్ లో ఉంచడం సరైనది కాదన్నారు.తక్షణమే మండలాల ఎంఈ ఓ లను వర్క్ డౌన్ అందజేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, వేతనాలు నెల నెల సక్రమంగా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం పట్టణ అధ్యక్షులు రఘు, కార్మి కులు సంతోషమ్మ, మల్లమ్మ, శాంతమ్మ, జయమ్మ, మురళి, బాలరాజు, శ్రీనివాస్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని కుటుంబానికి న్యాయం చేయాలి.....

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.....

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి09(విజన్ ఆంధ్ర); నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న నేటికీ దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలు అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు కొనసాగుతున్నాయని, పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టించడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు, దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చెల్లిస్తాం కానీ రశీద్ ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర



గంటలపాటు గణేష్ అనే యువకుడిని చితక బాదారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క దానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగాలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు.సంఘటన ఫిబ్రవరి18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు.పోలీసులు చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. డిఎస్పీ శ్రీనివాస్ ముందు హంతకులపై కేసు నమోదు చేయాల్సి ఉండగా బాధితులపై కేసు పెట్టారని చెప్పారు. 8 మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయన్నారు. హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్య సమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించినట్లుగా లేదన్నారు. తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని, ఈ ఘటనలో పాల్గొన్న వాళ్లందర్నీ తక్షణమే అరెస్టు చేయాలని లేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటి జిల్లా కోశాధికారి బి పరిపూర్ణ చారి, జిల్లా నాయకురాలు సిహెచ్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు పంపిణి..!

మహాదేవపూర్ మార్చి 05 (విజన్ ఆంధ్ర ) సోమవారం రోజున పలుగుల గ్రామం లో ఐటీ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పలుగుల గ్రామానికి సంబంధించిన మంద రమేష్. నిట్టూరి అరవింద్. ఒద్ది చంద్రయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు పలుగుల సర్పంచ్ విజయ లక్ష్మి. ఉప సర్పంచ్. ఒద్ది చంద్రయ్య మాజీ సర్పంచ్ మచ్చ రాజయ్య. పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు ( మాజీ ఉపసర్పంచ్ ) మానేం మహేష్ ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది

## మహనీయులు సాక్షిగా పేరుకపోయిన చెత్త చెదారం, ముండ్ల పొదలు

గద్వాల మార్చి 9( విజన్ ఆంధ్ర) : పేరుగొప్ప- ఊరుదిబ్బ అన్న చందంగా తయారైంది జోగులాంబ గద్వాల జిల్లా కేంద్ర ఆస్పత్రి తీరు. విద్వద్ గద్వాలగా పేరుగాంచిన గద్వాల చరిత్రను మరోతరానికి తెలుపడానికి గద్వాల సంస్థానాదీశయులు, పోరాట యోధులు, కవులు, కళాకారులు, మహనీయులను గుర్తు తెచ్చేందుకు



ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న ప్రహారిగోడపై వారి చిత్రాలను చిత్రీకరించారు. కాని ప్రహారి గోడ ముండ్ల పొదలు , చెత్త పేరుకపోవడంతో మీదున్న మహనీయులు చిత్రాలు నామరూపంలేకుండా పోయాయి. చెత్తను కాని ముండ్ల పొదలను తొలగించేందుకు ఆసుపత్రి అధికారులు, మున్సిపల్ అధికారులు ఏమాత్రం ముందుకు రావడంలేదని ఆసుపత్రి రోగులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో పరిసరాల పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గద్వాల ఆసుపత్రిని అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశాభావంవ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం.!

మహాదేవపూర్ మార్చి 09 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సోమవారం రోజున మహదేవపూర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో మహదేవపూర్ పోలీస్ అధికారులు విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు మరియు ఎస్ఐ సాయి శశాంక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఎక్కువగా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వెంబడించడం (సైబర్ స్టాకింగ్), నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం, అలాగే వివాహ సంబంధాల పేరుతో జరిగే మోసాలు వంటి నేరాల గురించి విద్యార్థులకు వివరించారు.

సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, అనుమానాస్పద మెసేజ్‌లు, ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు వస్తే వెంటనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే ఎవరి పేరుతోనైనా నకిలీ సోషల్ మీడియా అకౌంట్లు సృష్టించి వేధిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.



ఎస్ఐ సాయి శశాంక్ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడినప్పుడు వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ కు ఫోన్ చేయడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని సైబర్ నేరాలపై అవగాహన పొందారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి: సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



నడిగూడెం మార్చి09 (విజన్ ఆంధ్ర) : ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో పల్లె దావఖాన ఆవరణ యందు ఉన్న చెత్తను ఎత్తి డంపింగ్ యార్డ్ నందు పోయటం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్,పంచాయతీ కార్యదర్శి యలకా ఉ మారాణి,వార్డు సభ్యులు గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,షేక్ నాసియా రియాజ్,ఏఎన్ఎం రాధా,ఆశా కార్యకర్త సునిత, గ్రామస్తులు కత్తి విజయ్, శ్రీరాముల వెంకన్న,శ్రీరాముల సైదులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కోటర్‌లో భారతీయ అభిమానులు సంబరాలు

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చ్ 9 (విజన్ ఆంధ్ర ) చరిత్ర సృష్టించాలన్నా...తిరగరాయాలన్నా మనమే. అదే జయహో భారత్.. ప్రపంచ క్రికెట్ చరిత్రలో మరో రికార్డు బద్దలు బూర్గంపహడ్ హెడ్ కోటర్‌లో భారతీయ అభిమానులు సంబరాలు.

నేడు భారత్ ప్రపంచకప్ విజయం సాధించిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల హెడ్ కోటర్ లో భారతీయ అభిమానులు ఘనంగా విజయోత్సవాలు. డీజే శబ్దాలతో, బాణాసంచ మోతలతో మిఠాయిలు పంచుకుంటూ తమ అభిమానాన్ని వెలిబుచ్చారు. చరిత్ర సృష్టించాలన్నా...తిరగరాయాలన్నా అది మనమే అని,అదే జయోహో భారత్ అని బూర్గంపహాడ్ లీగల్ అడ్వకేట్ భజన సతీష్ కుమార్ అన్నారు. ఇలాంటి విజయాలు భారత్ ఎన్నో మరెన్నో సాధించాలి అని, భారత్ అన్ని రంగాల్లో ముందుకు సాగాలి అని, ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఇది మరో రికార్డు అని,భారత ఆటగాళ్లకు అభినందనీయం అని అన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో బూర్గంపహడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న నాయకులు భజన ప్రసాద్ పలువురు అభిమానులు పాల్గొని భారత్ కు శుభాకాంక్షల వెల్లువలతో ముంచెత్తారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు పంపిణి..!

మహాదేవపూర్ మార్చి 09 (విజన్ ఆంధ్ర ) సోమవారం రోజున పలుగుల గ్రామం లో ఐటీ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పలుగుల గ్రామానికి సంబంధించిన మంద రమేష్. నిట్టూరి అరవింద్. ఒద్ది చంద్రయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు పలుగుల సర్పంచ్ విజయ లక్ష్మి. ఉప సర్పంచ్. ఒద్ది చంద్రయ్య మాజీ సర్పంచ్ మచ్చ రాజయ్య. పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు ( మాజీ ఉపసర్పంచ్ ) మానేం మహేష్ ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతుంది

ఇచ్చోడ మార్చి 09 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. ఇస్లాంపుర కాలనీలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## పాము కాటు గురైన వారిని పరామర్శించిన ఎంపీడీవో భాస్కర్

అలంపూర్ మార్చి 9 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం వేణుసోంపురం గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు చేస్తుండగా బోయ మారెమ్మ, నాయకి పద్మమ్మ లకు ప్రమాదవశాత్తు పాము కాటుకు గురైనారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ వారిని ఐజ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు వెంటనే చికిత్స అందించారు. ఎంపీడీవో భాస్కర్ హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించారు.





## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

కారేపల్లి,మార్చ్ 9 (విజన్ ఆంధ్ర) : అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని, వైరా ఎమ్మెల్యే రామ్దాస్ నాయక్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని కొత్తూరు తండాకు చెందిన పలువురు అన్నారు.సింగరేణి మండల పరిధిలోని కొత్తూరు తండాకు చెందిన సుమారు 20 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాల అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.కష్టపడి పని చేస్తే పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని, భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసి పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ అభివృద్ధిలో ముందుకు సాగాలని అన్నారు.పార్టీలో చేరిన వారిలో ధరావత్ బిచ్చు,మడంపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సుమన్ నాయక్,బానోతు లక్ష్మ,ధరావత్ హీరలాల్,అజ్మీర బాబూలాల్, అమర్ సింగ్,మోహన్,రవి,రాజు,రవి,వెంకటేష్, రమేష్,బాబులాల్ తదితరులు ఉన్నారు.

## తహశీల్దార్ ఇమ్రాన్ ప్రమాణ స్వీకారం



ఇచ్చోడ మార్చి 09 (విజన్ ఆంధ్ర) : ఇచ్చోడ మండలంలోని నూతన తహశీల్దార్ ఇమ్రాన్ నియామకమయ్యారు. అదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు నూతన తహశీల్దార్ల నియామకం చేపట్టగా సోనాల మండలంలో పని చేస్తున్న ఇమ్రాన్ను ఇచ్చోడకు బదిలీ చేశారు. ఆయన సోమవారం ఇచ్చోడ తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

## విద్యతో పాటు ఆరోగ్యంపై అవగాహన

### -- శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ కార్యక్రమం

ములుగు, మార్చి 9 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర): శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మక్కపల్లి విపిజే ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థినిలకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్విఎం హాస్పిటల్ వైద్యులు బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి మరియు శానిటేషన్ కిట్స్ పంపిణీ చేశారు. మండలంలోని సుమారు 800 మంది విద్యార్థినులకు శానిటేషన్ కిట్స్ అందిస్తున్నామని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణు జగతి తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, ఉపాధ్యాయులను ట్రస్ట్ ప్రతినిధులు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, వైద్యులు, ఎంఈఓ ఉదయ



## ప్రాజెక్టులపై అవగాహన లేని నాయకుడు ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

### - నెట్టెంపాడు ప్రాజెక్టు పై మాట్లాడే అర్హత లేదు

### - జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు

గద్వాల మార్చి 9 (విజన్ ఆంధ్ర) : గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ

ఆదివారం హైదరాబాదులో జరిగిన జిల్లా సౌధ కార్యాలయంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ మీటింగ్ లో డీకే అరుణమ్మ జూరాల ప్రాజెక్టు సేఫ్టీ కోసం బ్రిడ్జి కట్టాలని, ఆర్ అండ్ బి బిడ్జి కూడా నిర్మాణం చేయాలని చెప్పడం జరిగింది.అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి , మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ మాట్లాడిన మాటలను రాజకీయ లబ్ధి కోసం తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

పదేళ్ల పాలనలో నెట్టెంపాడు కాలువలో తట్టెడు మట్టి కూడా తీయలేదని అన్నారు.పాదయాత్రతో నెట్టెంపాడు. ప్రాజెక్టు సాధించి 2లక్షల ఎకరాలకు నీరు అందించిన ఘనత డికె అరుణమ్మ దని అన్నారు. రిజర్వాయర్లు పూర్తి చేయకుండా రిజర్వాయర్ల కెపాసిటీ పెంచుతామని ర్యాలంపాడు రిజర్వాయర్ నాలుగు టీఎంసీలు నిలవడం లేదని అన్నారు. 10ఏండ్లు ఆయిన గట్టు లిఫ్ట్ పూర్తి చేయలేదని డికె. అరుణమ్మ ని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కు లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరి శ్రీనివాసులు, శాలన్న, చంద్ర శేఖర్, మాజీ కౌన్సిలర్ బండల పాండు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సూపర్ బజార్ గోదాం మూసివేతపై ఏఐటీయూసీ ఆగ్రహం

బెల్లంపల్లి, మార్చి 9 విజన్ ఆంధ్ర : సింగరేణి యాజమాన్యం కార్మిక సంక్షేమ రంగాలను నిర్వీర్యం చేస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి ఆరోపించారు. బెల్లంపల్లి రీజన్‌లోని సింగరేణి సూపర్ బజార్ గోదాంను మూసివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

సింగరేణి యాజమాన్యం కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నప్పటికీ, విద్యుత్, మంచినీటి సరఫరా, వైద్య సదుపాయాలు, కార్మిక వాడల్లో పరిశుభ్రత, క్వార్టర్స్ మరమ్మతుల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఇప్పటికే గోలేటి, మాదారం, బెల్లంపల్లి ప్రాంతాల్లో సింగరేణి సూపర్ బజార్లు మూసివేయడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బెల్లంపల్లి గోదాం మూసివేయడంతో గనులు, విభాగాల్లోని క్యాంటీన్లకు సరుకుల సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఒకేసారి అనేక క్యాంటీన్లకు సరుకులు తెచ్చుకోవాల్సి రావడంతో వస్తువుల నాణ్యత తగ్గి కార్మికులు ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బెల్లంపల్లిలోని సింగరేణి సూపర్ బజార్ గోదాంను వెంటనే పునఃప్రారంభించి, మాదారం, గోలేటి, బెల్లంపల్లి ప్రాంతాల్లో సూపర్ బజార్లను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో యాజమాన్యం స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ హెచ్చరించారు.

## చదువే గొప్ప ఆయుధం

### -ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దౌల్తాబాద్, మార్చి 9(విజన్ ఆంధ్ర): దౌల్తాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర వసతిగృహంలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బక్కి వెంకటయ్య హాజరై విద్యార్థులకు మార్గదర్శక ప్రసంగం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో స్నేహాలు, గురువుల బోధనలు అమూల్యమైన సంపద అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల తరువాత విద్యార్థులకు సరైన మార్గం చూపేవారు గురువులేనని అన్నారు. చదువు ప్రతి ఒక్కరికీ గొప్ప ఆయుధమని, దానిని క్రమశిక్షణతో అభ్యసిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యసాధనతో చదివి సమాజంలో ఉన్నత స్థానాలను సంపాదించాలని సూచించారు. చదువును మించిన శక్తి లేదని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ కష్టపడి చదువుకోవాలని కోరారు. పట్టుదల, కృషితో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి జీవితంలో విజయాలు సాధించగలడని పేర్కొన్నారు.అనంతరం చైర్మన్ బక్కి వెంకటయ్యను అధికారులు జ్ఞాపికతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గఫూర్, ఎమ్మార్వో చంద్రశేఖర్, ఎంఈఓ కనకరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమణ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ అనిల్ కుమార్,జిల్లా ఏఎస్డబ్ల్యూ అమీద్,స్థానిక సర్పంచ్ అనురాధ, ఉపసర్పంచ్ బాలకృష్ణ, మాజీ సర్పంచ్ రహీం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతా మన బాధ్యత"

### సీఐ వెంకటేశ్వర్లు..!

మహాదేవపూర్ మార్చి 09 (విజన్ ఆంధ్ర ) ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో మహిళల భద్రత, సైబర్ నేరాలపై ఎస్పై సాయిశశాంక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ మరియు స్థానిక సీఐ వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ

ప్రస్తుతం సమాజంలో సామాజిక మాధ్యమాలు మరియు ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు మరియు యువత సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు లేదా వీడియోలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు లేదా మెసేజ్‌లను ఓపెన్ చేయవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రస్తుత సైబర్ ప్రపంచంలో జాగ్రత్తగా ఉంటేనే మోసాల నుంచి రక్షణ పొందవచ్చని

తెలియని లింక్ ఒక క్లిక్ చేయడం వలన కానీ అది పెద్ద మోసానికి దారి తీయవచ్చు కేవలం మన అప్రమత్తతే



సైబర్ మోసాలకు ఉత్తమ రక్షణని తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకున్నప్పుడు వారికి మన వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వడం వలన మనం మోసపోయే ప్రమాదం ఉంటుందని

"డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యతనీ పేర్కొన్నారు ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సైబర్ క్రైమ్ పోర్టల్ లేదా 1930 హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు కార్యక్రమానంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండవ రోజు కళాశాల పరిసరాల్లో చెత్తను తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

మంగళవారం, మార్చి 9 - 2026




ప్రజావాణి దరఖాస్తులను ..

# త్వరితగతిన పరిష్కరించాలి..




- కలెక్టర్ సత్యశారద -ఎంజీఎం ఆస్పత్రిలో దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

2లో

వరంగల్ అభివృద్ధిపై ..

# కేంద్రం నజర్..



-బీజేపీతోనే నగరాభివృద్ధి - వరంగల్‌కు భారీగా నిధులు కేటాయిస్తున్న ప్రధాని

- బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్

3లో

ఆరోగ్య సంరక్షణ కోసం ..

# 5కే రన్ ..

మేయర్ సుధారాణి

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో

భాగంగా 5కే రన్



3లో

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### కలెక్టర్ డా. సత్య శారద

### ఎంజీఎం ఆసుపత్రిలో దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

**వరంగల్, మార్చి 9(విజన్ ఆంధ్ర) :** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఒకే సమస్యపై దరఖాస్తుదారులు పదేపదే కార్యాలయాలకు రావాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు. ఏదైనా సమస్యను పరిష్కరించలేని పరిస్థితి ఉన్నట్లయితే దానికి గల కారణాలను దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రిలో దివ్యాంగుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. నిర్వహించిన




ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 113 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 46, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 21, ఇతర శాఖలకు చెందినవి 46 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని ఆదేశించారు.

రెవెన్యూ శాఖలో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్న నేపథ్యంలో ఈ వారం ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత మండలాల తహసీల్దార్లను హాజరైయ్యారని, దరఖాస్తుదారులు తహసీల్దార్లతో నేరుగా ముఖాముఖి మాట్లాడే అవకాశం కల్పించడం వల్ల సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని



పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ విధానాన్ని స్వాగతించారు. అదే విధంగా వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖలు సమగ్ర ఫైలింగ్ నిర్వహించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, వరంగల్ మరియు నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డీసీఓ నీరజ, డీబీసీడీఓ పుష్పలతతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ కోసం 5 కే రన్



ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి ఏదీ లేదని, ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో విజయాలు సాధించగలమని అన్నారు.

### మేయర్ గుండు సుధారాణి

### ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 5 కే రన్ ఏర్పాటు...

### పోచమ్మ మైదాన్ నుండి వేయిస్తంభాల ఆలయం వరకు కొనసాగిన రన్....

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి09(విజన్ ఆంధ్ర):** ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అమలులో భాగంగా సోమవారం జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుంచి హనుమకొండ వెయ్యిస్తంభాల ఆలయం వరకు నిర్వహించిన 5కే రన్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌లతో కలిసి మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ప్రజల భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సహకారం, భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ అభివృద్ధి కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ హెల్త్ రన్ నిర్వహించామని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సేవలను జీడబ్ల్యూఎంసీ ద్వారా అందిస్తున్నామని మేయర్ తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 5కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా

ఈ రన్ పోచమ్మ మైదాన్ వద్ద ప్రారంభమై ఎంజీఎం కూడలి, ములుగు రోడ్ మీదుగా వెయ్యిస్తంభాల ఆలయం వద్ద ముగిసింది. ఈ ర్యాలీ ద్వారా ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించారు అనంతరం అధికారులు, యువత, ప్రజలు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, జన్ను శిభారాణి, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సీహెచ్ఎంఓ డా. రాజా రెడ్డి, సీహెచ్ఓ రమేష్, హనుమకొండ డీవైఎస్ఓ అశోక్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డా. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక నజర్

-బీజేపీతోనే నగరాభివృద్ధి

-వరంగల్ కు భారీగా నిధులు కేటాయిస్తున్న ప్రధాని

-అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌కి నిధులు కేటాయించడం అభినందనీయం

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

-వరంగల్ మునిసిపల్ కార్యాలయం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం






**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 09(విజన్ ఆంధ్ర)** :గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ భారీగా నిధులు కేటాయిస్తున్నారని మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. కేంద్ర పథకం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకానికి నిధుల సమీకరణ లో భాగంగా విదేశీ సహాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కలిసి కేంద్రం నిధుల్ని సమీకరించడం తో గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయం వద్ద క్షీరాభిషేకం చేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ ఈ పథకం కింద 5257.20 కోట్లతో చేపట్టే పనులకు పాలనా పరమైన అనుమతి మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు.

కేంద్రం భారీగా నిధులు ఇస్తున్న ఖర్చు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గంట రవికుమార్ అన్నారు. ఇప్పటికే ఎయిర్పోర్టు మంజూరు చేసిన కేంద్రం.., తాజాగా అండర్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసిందని.. ఇప్పటికే స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక నిధులు ఇచ్చి నగరం రూపురేఖలు మార్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అభివృద్ధి చేసింది లేదని విమర్శించారు. ఓట్ల కోసం ఇచ్చే హామీలు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకున్న దాఖలు లేవని దుయ్యబట్టారు. కేంద్రం నిధులు ఇస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. బండ్ పనుల్లో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రేటర్ వరంగల్ ఇప్పటివరకు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని స్పష్టం చేశారు. వరంగల్లో బిజెపి ఎమ్మెల్యే కానీ ఎంపీ అభ్యర్థి లేకపోయినా కూడా కేంద్రం నిధులు ఇస్తుందని.. అదే అధికారంలో ఉంటే ఇంకేం నిధులు వస్తాయని గంట రవికుమార్ అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ప్రత్యేక వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, బిజెపి కార్పొరేటర్ గందె కల్పనా నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, బైరి నాగరాజు మరియు జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ వ్యాపారులపై పీడీ యాక్ట్ పెట్టాలి....

-వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ కమిటీ రాజనాల శ్రీహరి డిమాండ్..



**వరంగల్ టౌన్ మార్చ్ 9 (విజన్ ఆంధ్ర):** రోజురోజుకూ పెరుగుతున్న కల్తీ దందాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. కల్తీ చేసే వారు ఎంతటి వారైనా వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.కల్తీ చేసే వారిని పట్టుకుని డబ్బులు తీసుకుని వారిని విడుదల చేసే అధికారులు ఉన్నా, అలాగే ఎంతటి రాజకీయ నాయకులైనా వారి ప్రమేయం ఉన్నా వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలనిప్రస్తుతం చిన్న చిన్న దుకాణాల దగ్గర నుంచి పాలు, టీ పొడి, అల్లం పేస్ట్, వెల్లుల్లి పేస్ట్, వంట నూనెతో పాటు అనేక నిత్యావసర వస్తువుల్లో కల్తీ జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రజలు రోజూ వాడే కొన్ని మందుల్లో కూడా కల్తీ జరుగుతోందని సమాచారం వస్తోందని పేర్కొన్నారు.ఇలాంటి కల్తీ వస్తువులను తయారు చేసే కేంద్రాలు కూడా అనేకం ఉన్నాయని, వాటిని వెంటనే గుర్తించి నియంత్రించకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ప్రజలను బాధిస్తున్న క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా ఇలాంటి కల్తీ ఆహార పదార్థాల వల్లే



వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారని అందుకే వెంటనే ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్లో ఉన్నతాధికారులను నియమించి, కల్తీ వ్యాపారం చేసే వారందరినీ పట్టుకుని వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని రాజనాల శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యం చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సంగెం మార్చి 9 విజన్ ఆంధ్ర:** గాలికుంటు వ్యాధి నివారణకు మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి వల్లెపు రాజకుమార్ సూచించారు. ఈ నెల 10వ తేదీన ప్రారంభం కాగా వచ్చేనెల 9. 4..2026 వరకు పశువులలో వచ్చు గాలికుంటు వ్యాధికి నివారణ టీకాలు కార్యక్రమం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ద్వారా షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడును గాలికుంటు ర్యాలీ సోకితే పశువుల్లో ఉత్పాదక శక్తి పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుం దన్నారు. పాడి రైతులు విధిగా తప్పనిసరిగా మీ పాడి పశువులని పలు గ్రామాలలో నిర్దేశించిన తేదీలలో పశు వు ఓటీపీ విధానం ద్వారా టీకా వేయిం చుకోవాలని లైవ్ స్టాక్ డేటా బేసుడు సిస్టం ద్వారా ఆధార్ బెస్ట్ ఓటిపి విధా నంలో టీకా వేయబడును ప్రతి రైతు తన మొబైల్ ఫోన్ కి వచ్చిన ఓటీపీ సిబ్బందికి తెలిపి పశువులకు వేసిన టీకా యొక్క డేటా సమాచారం వెబ్సైట్ నందు పొందుపరచడం జరుగుతుంది. టీకాల షెడ్యూల్ వివరాలు ఈనెల 10న సంగెం,11న కుంటపల్లి, 12న కొత్తగూడెం, 13న గాంధీనగర్ 14న తిమ్మాపురం, 16న చింతలపల్లి, 17న కృష్ణ నగర్, 18న ఎల్గూర్ రంగంపేట్, 20న ఎల్గూర్ స్టేషన్, 23న నర్సనగర్ 24న బిక్కోజి నాయక్ తండ, 25న మొండ్రాయి, ముమ్మిడివరం, 26న గొల్లపల్లి 30న నార్లవాయి, 31న నల్లబెల్లి, 1వ తేదీన బాలు నాయక్ తండ, 2న పల్లార్గూడ, 4న విఆర్ఎన్ తండా,6న పోచమ్మ తండా, 7న వంజరపల్లి, 8న తిగరాజుపల్లి, 9న సోమ్లా తండా, 10,11న గవిచర్ల, 12, 13 న రామచంద్రపురం, 14,16న షాపురం, 17,18న లోహిత, 20, 21న ఆశాలపల్లి, 23, 24న కాపుల కనపర్తి, 25, 26న గుంటూరుపల్లి, 27, 28న వెంకటపురం, ఈనెల 30 31 తేదీలలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు.

## బాధితురాలికి మనో ధైర్యం కల్పించిన సర్పంచ్ విజయలక్ష్మి - భాస్కర్ నాయక్



**పర్వతగిరి, మార్చి 9 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం గోరుగుట్ట గ్రామ బిడ్డ బానోతు శ్రీనివాస్ తల్లి అయినటువంటి బానోతు కోమిటి ఇటీవల అనారోగ్యంతో వరంగల్ రిలీఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలని సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ మనోధైర్యం కల్పించినారు. సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ విధంగా ఆస్పత్రిలో ఉండటం మనందరికీ ఎంతో బాధాకరం జరిగిన సంఘటన నిజంగా దురదృష్టకరం బాధితురాలికి ధైర్యం చెబుతూ"అమ్మా" అంటూ మనస్ఫూర్తిగా మాట్లాడి నువ్వు అస్సలు భయపడకు. నీ వెనుక నీ కుటుంబంతో పాటు నేనున్నా నీకు ఏ లోటూ రాకుండా ప్రభుత్వం నుంచి మరియు పార్టీ తరఫునుంచి నీకు నేను అండగా ఉంటా నిన్ను కంటికి రెప్పలా చూసుకోవడం నా బాధ్యత అంటూ మనోధైర్యం కల్పించి అలాగే వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందియాలని వారితో కోరారు.

## కల్లెడలో తాడిచెట్టు పైనుండి పడిన గీతా కార్మికుడికి గాయాలు



**పర్వతగిరి మార్చి 9 (విజన్ ఆంధ్ర):** పర్వతగిరి మండలం లోని కల్లెడ గ్రామానికి చెందిన గీత కార్మికుడు కోల శ్రీనివాస్ వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడటంతో తీవ్ర గాయాలు కాగా తక్షణమే అక్కడ ఉన్నటువంటి గీతా కార్మికులు వరంగల్ ఎంజిఎంకు తరలించారు. వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నటువంటి గీత కార్మికుడు శ్రీనివాస్ తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి సంతోష్ సంఘ సభ్యులు ప్రభుత్వాన్ని విన్నవించారు

# కాల్వ పారదు.. పంటలకు నీరు అందదు

### అడుగంటుతున్న జలశయాలు
### సాగు నీరందక ఎండుతున్న పంటలు
### కంకి పెడుతున్న మక్కా...

**సంగెం మార్చ్ 9 విజన్ ఆంధ్ర :** అడుగంటుతున్న జలాశయాలు సాగునీరు అందగా ఎల్లుతున్న పంటలు పొట్ట దశలో వరి కంకి పెడుతున్న మొక్క. అనుమానమే అంటున్న రైతులు. దేవదూల ప్రాజెక్టు ద్వారా పంటలకు తక్షణమే సాగునీరు అందించాలని అఖిల భారత రైతు సమక్ష జిల్లా అధ్యక్షులు ఎండి. ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. సోమవారం సంగెం మండలంలో ఎండిన పంటలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. దేవా దూల ప్రాజెక్టు ద్వారా బొల్లిగుంట నుండి చెన్నారం రామచంద్రపురం లోహిత షాపురం కవిచర్ల ఆశలపల్లి



కాపుల కనపర్తి గాడి పల్లి కాట్రపల్లి పలు గ్రామాల్లోని దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులకు అనుసంధానం చేయడం జరిగింది. కాలువలు తీసి పదేళ్లు అవుతున్న నేటికి దాటుతున్నప్పటికీ ఆ కాలువల ద్వారా నీళ్లు వచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి చివరి ఆయకట్టు వరకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ పార్థివ దేహానికి నివాళి అర్పించిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు

**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి09(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మరణించగా వారి పార్థివ దేహానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారితో కలిసి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సర్పంచ్ రాజమౌళి గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్నో పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని,



కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుల వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమాలోద్దీన్, కరాటే ప్రభాకర్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మాజీ సర్పంచ్ అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు.

## రాజమౌళి భౌతికకాయానికి నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**గీసుగొండ, మార్చి 9 ( విజన్ ఆంధ్ర ) :** కమ్యూనిస్టు విలువలతో, గ్రామ పరిపాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ, వరంగల్ జిల్లా గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామాన్ని దేశంలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దిన కూసం రాజమౌళి మరణం పేద ప్రజలకు తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఈరోజు ఉదయం గంగదేవిపల్లి గ్రామంలో రాజమౌళి భౌతికకాయానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాన్‌వెస్లీ మీడియాతో మాట్లాడుతూ, చిన్న వయసులోనే కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై రాజమౌళి నిస్వార్థంగా పంచాయతీ పాలనకు ఒక రోల్ మోడల్‌గా నిలిచారన్నారు. గ్రామంలో మద్యపాన నిషేధం, బెల్టుషాపుల రద్దు, రక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, ప్రతీ వీధికి సిసి రోడ్లు, వీధిలైట్లు, పచ్చదనం పరిశుభ్రతతో ఒక పల్లెటూరు ఎలా ఉండాలో తన స్ఫూర్తిదాయకమైన పరిపాలన ద్వారా రుజువు చేశాడు. జీవితాంతం తాను నమ్ముకున్న కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి నిలబడ్డారు. ఆయన కృషిని గుర్తించి నాటి రాష్ట్రపతి, ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అనేకమంది సినీ ప్రముఖులు, విదేశీ ప్రతినిధులు, ప్రముఖులు సైతం గంగదేవిపల్లిని సందర్శించి ప్రశంసించడం రాజమౌళి



దక్షతకు నిదర్శనం. నాడు కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్ తరహాలో 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం పంచాయితీలకు 50 శాతం నిధులు కేటాయించాలని ఆయన నిరంతరం పోరాడారు. నేడున్న సర్పంచులు రాజమౌళిని స్ఫూర్తిగా తీసుకుని, నిధుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# ఆర్టికల్ 47 ప్రకారం ప్రజా ఆరోగ్యం గ్రామ పాలకుల బాధ్యత

## గ్రామపంచాయతీ రాజ్యాంగం

## కలెక్టర్ కు విన్నపం తెలిపిన గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు



**పర్వతగిరి, మార్చి 9 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం గోరుగుట్ట తండా గ్రామంలో పెరుగుతున్న మద్యపానం మరియు గుడుంబా అలవాట్లను అరికట్టడానికి సర్పంచ్ విజయలక్ష్మి- భాస్కర్ నాయక్ తీసుకున్న నిర్ణయం గ్రామ సభలో తీర్మానం చేసి సర్పంచ్ విజయలక్ష్మి - భాస్కర్ నాయక్, వార్డు సభ్యులు కలిసి సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ తీర్మానం సమర్పించారు.కలెక్టర్ ఆమోదంతో మద్య నిషేధానికి తీసుకున్న చొరవతో సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ కలెక్టర్ గారితో మాట్లాడుతూ

జిల్లా కలెక్టర్ లకు గోరుగుట్ట తండా గ్రామ సర్పంచ్‌గా మా గ్రామ ప్రజల ఆవేదనను మీ దృష్టికి తీసుకురావడానికి వచ్చామని మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 47 ప్రకారం ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడం గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలక వర్గం బాధ్యత అని మా గ్రామంలో ప్రస్తుతం మద్యం మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా రోడ్డున పడుతున్నాయి. యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

మా గ్రామం ఎప్పుడూ ఐకమత్యంతో విరాజిల్లాలని మా అందరి అభిమతం కానీ దురదృష్టవశాత్తు, గత కొంతకాలంగా మన గ్రామ యువత మరియు కూలీ పనులు చేసుకునే వారు కూడా మద్యానికి బానిసలై పోతున్నారు. దీనివల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగాచితికిపోతున్నాయి ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ తెలిపారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి వారి నోటీసులను జారీ చేశారు అలాగే కలెక్టర్ మాట్లాడుతూ బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో తొలగించాలని అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు అని వెల్లడించారు కలెక్టర్ సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ గారితో చెబుతూ మీ గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారి పైన కఠిన చర్యలు మరియు జరిమానాలు తప్పకుండా వేయాలని కలెక్టర్ సర్పంచ్ తో కోరారు. అలాగే గ్రామాన్ని అభివృద్ధి పదంలో తోడ్పడిన గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరికి నా యొక్క నమస్కారాలు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం లో ప్రజావాణి

**వరంగల్ మార్చి09(విజన్ ఆంధ్ర) :** జీ డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయం లో సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది.ఈ సందర్భం గా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 21, 2. ఇంజనీరింగ్ 16, రెవిన్యూ 04, హెల్త్ శానిటేషన్ 07,నీటి సరఫరా 04,హార్టికల్చర్ 01,మొత్తం = 53, ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏ సి పి లు డి ఈ లు సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**గీసుగొండ, మార్చి 9 ( విజన్ ఆంధ్ర) :**వరంగల్ జిల్లా గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ఆదివారం గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమైంది.విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు , పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాజీ సర్పంచ్ రాజమౌళి గంగదేవిపల్లి నివాసానికి చేరుకుని వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సర్పంచుల సలహాదారులుగా కూసం రాజమౌళిని గౌరవ వేతనంతో నియమించి గౌరవించారని గుర్తుచేశారు.గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం తీసుకొచ్చి, గంగదేవిపల్లి గ్రామాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేయడంలో రాజమౌళి కీలక పాత్ర పోషించారని ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతోనిర్వహించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కి ఎమ్మెల్యే నాగరాజు శుభాకాంక్షలు...

**వరంగల్ మార్చి 09(విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కే.ఆర్. నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ఎర్రబెల్లి స్వర్ణ కి పూల మొక్కను అందజేసి మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.మహిళల సాధికారతకు ఆమె నాయకత్వంలో మరింత బలోపేతం కలగాలని ఆకాంక్షించారు.

## సీకేఎం ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి09(విజన్ ఆంధ్ర):**వరంగల్ జిల్లాలోని కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ (హ్యూమ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వరంగల్ ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రిలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ప్రారంభించగా, సీకేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గైనకాలజీ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ స్వరూప, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వర్ణ సుధా, ఆర్ఎమ్ఓ డాక్టర్ మురళి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్యులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మృతికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సంతాపం

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి09(విజన్ ఆంధ్ర) :**వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం తీసుకొచ్చి, గంగదేవిపల్లి గ్రామాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేయడంలో రాజమౌళి గారు కీలక పాత్ర పోషించారని ఎంపీ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, విద్య, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు వంటి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు గంగదేవిపల్లిని సందర్శించి గ్రామాభివృద్ధి నమూనాను అధ్యయనం చేసే స్థాయికి తీసుకెళ్లిన ఘనత కూసం రాజమౌళిదేనని ఎంపీ తెలిపారు. రాజమౌళి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి మరణంతో శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులకు ఎంపీ డా. కడియం కావ్య తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# యువత సేవాభావం... కొత్తగూడలో ఘనంగా ఇఫ్తార్ విందు

మాజీద్-ఏ-అర్ఫాత్ వద్ద ముస్లీం యువకుల ఆధ్వర్యంలో కార్యక్రమం

మహమ్మద్ అసిఫ్, మోసిన్, అఫ్రోజ్, అక్సర్, అదిల్, అజీమ్

రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం అనంతరం ప్రార్థనలు, ఇఫ్తార్ విందు

యువత సమన్వయంతో విజయవంతమైన కార్యక్రమం

యువకుల సేవాభావాన్ని అభినందించిన మత పెద్దలు



**వరంగల్ మార్చి09(విజన్ ఆంధ్ర) :** రంజాన్ మాసం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని మాజీద్-ఏ-అర్ఫాత్ వద్ద ముస్లీం యువకులు సేవాభావంతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అందరి ప్రశంసలు పొందారు.మహమ్మద్ అసిఫ్, మోసిన్, అఫ్రోజ్, అక్సర్, అదిల్, అజీమ్ ఆధ్వర్యంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఉపవాస దీక్ష అనంతరం ముస్లీం సోదరులు ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం స్థానికులను ఆకట్టుకుంది.యువత సమాజ సేవలో ముందుండి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని మత పెద్దలు పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా యువకులు తీసుకున్న ఈ ముందడుగు ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై యువకుల సేవాభావాన్ని అభినందించారు.కార్యక్రమం విజయవంతం కావడానికి యువత చేసిన కృషిని మత పెద్దలు ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమం లో మాజీద్ కమిటీ అధ్యక్షులు అజ్మీర్, మత గురువు ముద్దసిర్, మతపెద్దలు యాకుబ్ పాషాలు, పాషా, సద్దాం,, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు

కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహరాములు

రంగశాయిపేటలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**వరంగల్ మార్చి09(విజన్ ఆంధ్ర) :** మహిళలను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కాకతీయ సేవా సమితి అధ్యక్షులు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత మండల నరసింహరాములు అన్నారు. నగరంలోని రంగశాయిపేటలో కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా. గత 15 ఏళ్ళుగా సేవా సమితిలో చురుకుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుంకర సుజాత దేవితో పాటు పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల నరసింహారాములు మాట్లాడుతూ.. మహిళా సాధికారిత లక్ష్యంగా కాకతీయ సేవా సమితి ప నిచేస్తుందన్నారు. మహిళలను ప్రోత్సహించటానికి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం బతుకమ్మ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎక్కడ స్త్రీలు సంతోషంగా ఉంటారో అక్కడ దేవతలు తిరుగుతారనే నమ్మకంతో ప్రాంతంలోని మహిళలను ప్రోత్సహిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. కుటుంబ భారంతో మహిళలు తమ ప్రతిభను దాచుకుంట ఉన్నారని ఆ ప్రతిభను వెలికి తీసేందుకు మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా కాకతీయ సేవాసమితి కమిటీలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు మండల నరసింహారాములు తెలిపారు. రంగశాయిపేటకు చెందిన సుంకరి సుజాతదేవి, శంకేశి రమాదేవి, ధనలక్ష్మీ, శంకేసి రాదిక, వంచనగిరి కరుణశ్రీ. శేర్ల మమత, శెంకేశి సరిత, శేర్ల అమరావతి, మిట్టపల్లి రమాదేవి. బజ్జూరి జయగౌరి, మండల కవిత నాగపూరి రాధిక కేడల భవానీలతో మహిళా విభాగం ఏర్పాటు చేశాన్నారు. మహిళా దినోత్సవం రోజున సేవా సమితి మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళలకు సముచిత గౌరవం అందిస్తామని ఈ సందర్భంగా నరసింహ రాములు తెలియజేశారు.

# భూపాలపల్లిలో 5కే రన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి,మార్చి09(విజన్ ఆంధ్ర) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి కార్యాచరణ కార్యక్రమంలో భాగముగా మార్చి 6 నుండి 12 వరకు 10 శాఖల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. అందులో భాగముగా సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 5కే రన్ నిర్వహించగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆర్డీఒ హరికృష్ణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ జెండా ఊపి 5కే రన్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి కార్యాచరణలో భాగముగా నిర్వహించే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా 14, 15 సంవత్సరాల మధ్య వయసు గల బాలికలు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ హెచ్ పీ వి టీకాలు తీసుకోవాలని సూచించారు.స్త్ర ఈ టీకా భవిష్యత్తులో క్యాన్సర్ బారిన పడకుండా రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి కార్యాచరణ లో ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుధ్యం, పచ్చదనం, పరిశుభ్రతకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజలు పరిశుభ్రతను పాటిస్తూ చెత్త, చెదారం ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటింటికి వచ్చే పంచాయతీ రాజ్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు అందజేసి జిల్లాలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరు



సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్, ఛైర్మెన్ బుర్ర కొమురయ్య, వైస్ ఛైర్మెన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.